

19 వ వసంతంలోకి ...

# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

గురువారం 05-02-2026 పేజీలు : 23


# చర్చ లేకుండానే జీవీఎంసీ బడ్జెట్ ఆమోదం

- బడ్జెట్‌పై నోరెత్తని విపక్ష వైసీపీ కార్పొరేటర్లు
- రూ. 4,180 కోట్ల భారీ బడ్జెట్‌కు కౌన్సిల్ పచ్చజెండా
- 457.50 కోట్ల రుణ సేకరణకు ప్రతిపాదనలు
- ఆదాయానికి పన్నులు.. అభివృద్ధికి అప్పులు
- అప్పులతో కూడిన బడ్జెట్ మమా అనిపించేశారు
- 15వ ఆర్థిక సంఘం నిధులే కీలక పాత్ర



2వ పేజీలో

## ఐఎఫ్ఆర్ కు విశాఖ సర్వసన్నద్ధం..

- ఐఎఫ్ఆర్-2026కు పటిష్టమైన ఏర్పాట్లు
- ఉన్నతస్థాయి సమీక్షలో కలెక్టర్,సీపీ అధికారుల కు ఆదేశాలు




6వ పేజీలో

## ఐఎఫ్ఆర్ దృష్ట్యా 14 నుంచి 21 వరకు బోట్ల నిలుపుదల



2 లో

మత్స్యశాఖ జేడీ పి. లక్ష్మణ రావు

## 6 నుంచి మహిళా ఆయుర్వేద పరిషద్ సదస్సు

- తొలి జాతీయ సదస్సుకు వేదికైన ఏయూ
- శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహణ
- ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారం



2వ పేజీలో






## సింహాచలం దేవస్థానం నూతన ఈవో గా జె. వెంకటరావు..

➢ దేవస్థానం పరిపాలనకు కొత్త ఆశలు ➢ ఏడాది పాటు బాధ్యతలపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ ➢ అప్పన్న కొండపై మారనున్న రూపురేఖలు..!



(సింహాచలం : మేజర్ న్యూస్)

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా సీనియర్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జె. వెంకటరావును ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.ప్రస్తుతం కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన సేవలను రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖకు అప్పగిస్తూ,తొలి దశగా ఒక సంవత్సరం కాలానికి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు అధికార ఉత్తర్వులు వెలువడ్డాయి. (తరువాయి 3వ పేజీలో)

# చర్చ లేకుండానే జీవీఎంసీ బడ్జెట్ ఆమోదం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ బడ్జెట్ సమావేశాన్ని మమా అనిపించేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బడ్జెట్‌కు ఆమోదించేశారు. విపక్ష వైసీపీ కార్పొరేటర్లు కూడా బడ్జెట్‌పై ఎటువంటి అభ్యంతరాలు లేవనత్తకపోవడం గమనార్హం. కేవలం బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే ఆమోదిస్తున్నట్లు ప్రకటించి ఎవరికి వారు వెళ్లిపోయారు. మహా విశాఖ నగరపాలక సంస్థ 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 4,180.37 కోట్ల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌ను బుధవారం కౌన్సిల్ ఆమోదించింది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరిగింది.

### ఆదాయానికి పన్నులు.. అభివృద్ధికి అప్పులు

ఈ బడ్జెట్‌లో జీవీఎంసీ ఆదాయానికి పన్నులే దిక్కవుతున్నాయి. ప్రజల నుంచి పన్నుల రూపంలో అధిక ఆదాయాన్ని బడ్జెట్‌లో చూపించారు. జీవీఎంసీకి ఈ ఏడాది పన్నుల ద్వారా రూ. 680 కోట్లు, పన్నులు కాని ఇతర ఆదాయాల ద్వారా రూ. 869.55 కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు (రూ. 240 కోట్లు) ఈ బడ్జెట్‌లో కీలక పాత్ర పోషించనున్నాయి.

### అప్పుల కుప్పలు

మరోవైపు అభివృద్ధికి అప్పులకు వెళ్లాల్సి వస్తోంది. పెద్ద ఎత్తున చేపట్టే అభివృద్ధి పనుల కోసం జీవీఎంసీ భారీగా అప్పులు చేయాలని నిర్ణయించింది. జీవీఎంసీ తన సొంత ఆదాయంపై కంటే భారీ ప్రాజెక్టుల కోసం రుణాలపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. మధురవాడ యూజీడీ ప్రాజెక్టు పూర్తి చేయడానికి బ్యాంకులు, బాండ్లు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల (ఐఎఫ్‌సీ) నుండి రూ.457.50 కోట్ల రుణ సేకరణకు ప్రతిపాదించారు. గత ఏడాది ఇది కేవలం రూ. 112.50 కోట్లు మాత్రమే. అంటే, రుణ భారం గణనీయంగా పెరగనుంది. అలాగే, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నుండి మరో రూ.58 కోట్ల నిధులను ఆశిస్తున్నారు.

### అప్పులతో కూడిన అభివృద్ధి

ఈ బడ్జెట్ ప్రధానంగా 'అప్పులతో కూడిన అభివృద్ధి'లా కనిపిస్తోంది. భారీ స్థాయి రుణాల సేకరణ ద్వారా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని జీవీఎంసీ భావిస్తోంది. పన్నుల ఆదాయం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అది ప్రజలపై భారం కాకుండా ఎలా వసూలు చేస్తారనేది శేషప్రశ్న. ఎటువంటి చర్చ లేకుండానే ఈ భారీ వ్యయ ప్రణాళికకు ఆమోదం లభించడం కౌన్సిల్ పనితీరుపై చర్చకు దారితీస్తోంది. చట్ట ప్రకారం నగరపాలక సంస్థ తన సొంత ఆదాయంలో 5 శాతం ముగింపు నిల్వగా ఉంచాల్సి ఉంటుంది. దీని ప్రకారం 2026--27 సంవత్సరానికి రూ. 133.25 కోట్లను ముగింపు నిల్వగా చూపారు. విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరుతూ మేయర్ తన ప్రసంగాన్ని ముగించారు.



### శాఖల వారీగా ముఖ్యమైన కేటాయింపులు..

- మధురవాడలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ అభివృద్ధికి రూ.650 కోట్లు
- అమృత్ ప్రాజెక్టుల కోసం రూ. 288 కోట్లు
- ఎస్సీ, ఎస్టీ, మహిళా సంక్షేమ పనుల కోసం రూ. 177.29 కోట్లు
- కొత్త సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ. 92 కోట్లు, తారు రోడ్ల కోసం రూ.83 కోట్లు, రోడ్ల నిర్వహణ (గుంతల పూడ్చడం) కోసం రూ. 84.76 కోట్లు
- చెత్త తరలింపు వాహనాల నిర్వహణ కోసం రూ. 100 కోట్లు
- పైపులైన్ల నిర్వహణకు రూ. 30 కోట్లు, రిజర్వాయర్ల నిర్మాణానికి రూ.6.15 కోట్లు
- వీధి దీపాలకు రూ.35 కోట్లు, పార్కుల విద్యుద్దీకరణకు రూ.7 కోట్లు
- 24"7 తాగునీటి సరఫరా, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు వంటి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రాజెక్టులకు రూ.53 కోట్లు

# 6 నుంచి మహిళా ఆయుర్వేద పరిషద్ సదస్సు

- ⇨ తొలి జాతీయ సదస్సుకు వేదికైన ఏయూ
- ⇨ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహణ
- ⇨ ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారం



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా తొలి విమెన్ ఆయుర్వేద పరిషద్ కాన్ఫరెన్స్ (వేపాకాన్-2026) ను ఈ నెల 6,7 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఉదయం అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రెండు రోజుల జాతీయ సదస్సు వివరాలను వివరించారు. బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో విశ్వ ఆయుర్వేద పరిషత్, ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంయుక్త సహకారంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న తొలి మహిళా ఆయుర్వేద సదస్సుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా నిలవడం సంతోషాన్నిస్తోందన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న సమయంలో సమాజ ఉపయుక్తంగా నిలచే, మహిళా సాధికారతకు దోహదపడే కార్యక్రమానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో, ఏయూ భాగస్వామ్యంతో ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహణకు ఏర్పట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్వస్థ నారీ-సశక్త భారత్ నినాదంతో ఈ సదస్సు నిర్వహణ జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా వెయ్యి మందికిపైగా మహిళా ఆయుర్వేద నిపుణులు, ఉత్పత్తుల తయారీదారులు, ఈ రంగంలో పనిచేస్తున్న మహిళలు సదస్సులో పాల్గొంటారన్నారు. ఏయూ ఆచార్యులు, విద్యార్థినులు సదస్సులో భాగస్వాములు అవుతారన్నారు. సదస్సు సమన్వయకర్త, ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ. పల్లవి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం, అభివృద్ధి, సాధికారతలకు చిహ్నంగా సదస్సు నిలుస్తోందన్నారు. మహిళల నిర్వహణలో, మహిళల కోసం నిర్వహిస్తున్న మహిళా సదస్సుగా ఇది ఎంతో ప్రత్యేకమన్నారు. దేశ వ్యాప్తంగా ఆయుర్వేదరంగంలో పనిచేస్తున్న మహిళలు ఈ సదస్సులో పాల్గొంటారన్నారు. విశ్వ ఆయుర్వేద పరిషత్ ప్రతినిధి డాక్టర్ సాహితి మాట్లాడుతూ ఆయుర్వేద రంగంలో సేవలందిస్తున్న మహిళా వైద్యులు, మహిళా పారిశ్రామిక వేత్తలు, ఉత్పత్తులు ఒకే వేదికపై ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహణకు ఏయూ అందిస్తున్న సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా ఒక ఆయుర్వేద ఉత్పత్తుల ప్రదర్శన కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, డీన్ అవుట్ రీచ్ ఆచార్య కె. రమాసుధ, అసోసియేట్ డీన్ బ్రాండింగ్- మీడియా డాక్టర్ ఎన్. సాల్మన్ బెన్నీ, డాక్టర్ శ్రీబాల, డాక్టర్ మహతి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌ఆర్ దృష్ట్యా 14 నుంచి 21 వరకు బోట్ల నిలుపుదల



**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ఇండియన్ నేవీ నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐ ఎఫ్ ఆర్)-మిలాన్ కార్యక్రమాల నేపథ్యంలో, మూలపాలెం గ్రామంలో మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు పలు అంశాలపై మాట్లాడారు. ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు నేవీ బోట్లు నిలుపుదల చేసే సముద్ర ప్రాంతాల్లో చేపల వేట చేపట్టకుండా, అలాగే బోట్లు సంచరించకుండా సహకరించాలని మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా నేవీ సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. బీచ్‌లు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. మత్స్యశాఖ జేడీ పి. లక్ష్మణ రావు, ఎఫ్.డి.ఓ. మురళీ, మెరైన్ పోలీసు బి.కె.వి. ప్రసాద్, శ్రీనివాస్, నేవీ అధికారులు మధుసూదన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశంలో గుల్లాట జూదం..!

**• పెందుర్తి పోలీసుల దాడి, ముగ్గురు పట్టివేత, రూ.1,100 నగదు స్వాధీనం**

**పెందుర్తి, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** పెందుర్తి పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో జరుగుతున్న అక్రమ జూదంపై పెందుర్తి పోలీసులు ఉక్కుపాదం మోపారు. ప్రహల్లాదపురం నూకాంబిక దేవాలయం సమీపంలో గుల్లాట జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుంచి నగదు సహా జూద సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాలతో బుధవారం మధ్యాహ్నం ఆ ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో జూదం జరుగుతున్నట్లు పక్క సమాచారం తో ఏఎస్ఐ బి. కాళీ ప్రసాద్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీసులు అక్కడికి చేరుకునే సమయానికి కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి గుల్లాట ఆటను ఆడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వారిని



అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడినవారు పెతకంసెట్టి శ్రీనివాసరావు (43), గుడిసి కోటి (22), గుణుపురి రమేష్ (35) ఈ ముగ్గ రుని పెందుర్తి ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి గుల్లాట ఆటకు ఉపయోగించిన ఫ్లెక్సీ పటం, ఆరు గుళ్ళు, లెదర్ డొక్కుతో పాటు రూ. 1,100 నగదును పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. డబ్బులు పందెంగా పెట్టి గుల్లాట ఆటను ఆడటం ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం ప్రకారం నేరమని, అందువల్ల నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో జూదం, గుల్లాట వంటి అక్రమ కార్యకలా పాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని పెందుర్తి సీఐ సతీష్ హెచ్చరించారు.

# పెందుర్తి లో గంజాయి గుట్టు రట్టు..

**• 3 కిలోల గంజాయి స్వాధీనం**

**• ఆరుగురు నిందితుల అరెస్ట్**



**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

పెందుర్తి పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అక్రమ గంజాయి తరలిస్తున్న ముఠాను పక్క సమాచారం తో గుర్తించారు. అరుకు ఏజెన్సీ నుంచి విశాఖ వైపు అక్రమంగా తరలిస్తున్న మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. విశాఖ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు, వెస్ట్ సబ్ డివిజన్ సహాయ పోలీసు కమిషనర్ పర్యవేక్షణలో, పెందుర్తి పోలీస్ స్టేషన్ సిఐ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పెందుర్తి-సరిపల్లి చెక్‌పోస్ట్ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టగా, గంజాయి అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. తనిఖీల్లో ఒక బొలెరో వాహనం, ఒక ద్విచక్ర వాహనంలో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. మధ్యవర్తుల సమక్షంలో వాహనాలను తనిఖీ చేయగా, రెండు ప్యాకెట్లలో మూడు కిలోల గంజాయి లభ్యమైంది. తూకం వేయగా ఆకులు, కొమ్మలు, గింజలతో కూడిన నిషేధిత మాదక ద్రవ్యంగా నిర్ధారణ అయింది. ఈ ఘటనలో కోరాపుట్ జిల్లా, ఒడిశాకు చెందిన ఐదుగురు, అల్లూరి సీతారామ రాజు జిల్లా చెందిన ఒకరు మొత్తం ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయితో పాటు రెండు వాహనాలు, ఆరు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై మాదక ద్రవ్యాల నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ కేసుపై లోతైన దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి నేరాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సింహాచలం దేవస్థానం నూతన ఈవో గా జె. వెంకటరావు..

**• దేవస్థానం పరిపాలనకు కొత్త ఆశలు**

**• ఏడాది పాటు బాధ్యతలపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ • అప్పన్న కొండపై మారనున్న రూపురేఖలు..!**

**(సింహాచలం : మేజర్ న్యూస్)**



సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా సీనియర్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జె. వెంకటరావును ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. ప్రస్తుతం కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన సేవలను రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖకు అప్పగిస్తూ, తొలి దశగా ఒక సంవత్సరం కాలానికి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు అధికార ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో అత్యంత ప్రాచీనమైన, ప్రముఖమైన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన సింహాచలం దేవస్థానం పరిపాలనను మరింత పటిష్టం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది. పాలనా రంగంలో విశేష అనుభవం, కఠిన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగిన అధికారిగా గుర్తింపు పొందిన జె. వెంకటరావు నియామకం సింహాచలం దేవస్థానానికి కొత్త దిశను చూపనుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దర్శన ఏర్పాట్లు, నిత్యాన్నదానం, ఆలయ భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అలాగే ఆలయ ఆస్తుల పరిరక్షణ, ఆదాయ వనరుల పటిష్టీకరణపై ప్రత్యేక దృష్టి సారించనున్నారని సమాచారం. అనుభవంతో కూడిన పరిపాలన జిల్లా స్థాయి పరిపాలనలో అనేక కీలక బాధ్యతలు నిర్వర్తించిన జె. వెంకటరావు, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేశారని అధికారులు చెబుతున్నారు. అదే అనుభవాన్ని సింహాచలం దేవస్థానం పరిపాలనలోనూ వినియోగించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ బాధ్యతలు అప్పగించినట్లు స్పష్టం అవుతోంది. అధికార అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ బదిలీలు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రజాసేవకు మరింత బలం ఈ కీలక నియామకం దేవస్థాన పరిపాలనలో మరింత సమర్థవంతంగా సాగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. భక్తులకు మెరుగైన సేవలు, ప్రజలకు వేగవంతమైన పరిపాలన అందించడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపట్టినట్లు స్పష్టం అవుతుంది.

## ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం



**అనందపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ముచ్చెర్ల గ్రామంలో విశ్వనాధ్ ఫార్మాస్యూటికల్ సైన్సెన్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు నిర్వహించినప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ముగింపు కార్య క్రమంలో కళాశాల చైర్మన్ వి. నాగేశ్వర్ రావు , ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఉమాదేవి , స్థానిక నేతలు ఎస్ ఎర్రయ్య గారు, ఎంపీ యు పి స్కూల్ హెడ్ మాస్టర్ రామకృష్ణ పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎ.సౌధామిని మాట్లాడుతూ వారంరోజులు నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలు, స్వచ్ఛభారత్,గాయత్రి వైద్య కళాశాల సహకారంతో ఉచిత వైద్యశిబిరం, నీటివిని యోగం, హెచ్ఐవీ, పల్స్ పోలియో ర్యాలీలు, మహిళా సాధికారత కార్యక్రమాలు నిర్వహించినట్టు ఎం పి యు పి స్కూల్ హెడ్ మాస్టర్ రామకృష్ణ ఈసందర్భంగా నిర్వహించిన వివిధ అంశాల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు.

## అప్పులు బాధలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య



**ఆరిలోవ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అప్పులు బాధ తాకలేక ఓ వ్యక్తి మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వరహాల నాయుడు తెలిపిన వివరాలు ప్రకారం.. పెదగదిలి ప్రాంతంలో నివాసముంటున్న దేభారికి తేజ(28) అనే వ్యక్తి చిన్న చిన్న పనులు చేసుకుని జీవనం సాగిస్తూ ఉండేవాడు. రెండేళ్ల క్రితమే వివాహం జరిగి ఒక కుమారుడు ఉన్నాడు. అయితే గత రెండు నెలలుగా పనులు లేకపోవడంతో అప్పుల బాధ తాకలేక బుధవారం మనస్థాపం చెంది తన ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఫ్యాన్ ఉక్కు ఉరేసుకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అంద జేశారు. తేజ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆస్పత్రికి తరలించారు ఈ కేసు సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సేవా కార్యక్రమాలతో కొనసాగుతున్న ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**విల్లూరి చిన్న తల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు ఎమ్మెల్యే వంశీ కృష్ణ చేతుల మీదుగా చీరలు పంపిణీ**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** విల్లూరి చిన్న తల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దక్షణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు 33 వ వార్డు స్థానిక పెద్దలు శ్రీ విల్లూరి చక్రవర్తి , తిరుమల దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ అనంతరం 200 మంది మహిళలకు ,చీరా జాకెట్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి పనులు, వారి నాయకత్వం ప్రతిమ గురించి పలువురు వక్తలు మాట్లాడారు . తాను ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని , ప్రజలకు 90 శాతం హామీలను నెరవేర్చానని, మిగిలిన ఉన్న 10 శాతం హామీలను త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు . చివరిగా భారీ గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జీకే , కార్పొరేటర్ సాదిక్ , సీనియర్ నాయకులు జగదీష్ , మన్యాల వాసు , కుమారి , స్థానిక వార్డు అధ్యక్షులు రాజు , నాయకులు వేంకట అప్పారావు , నియోజకవర్గం జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శ్రీ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.




## వరుస దొంగతనాల కేసులో నిందితుడికి 18 నెలల జైలు శిక్ష

**- దర్యాప్తు అధికారులను, ఏపీపీ మృణాళినిని అభినందించిన జిల్లా ఎస్పీ**



**అనకాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో వరుస దొంగతనాల కేసులో నిందితుడికి 18 నెలల జైలు శిక్షను మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి/11వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జీ ఏ. రమేష్ విధించారు. అనకాపల్లి టౌన్ స్టేషన్ పరిధిలో మూడు గృహ దొంగతనాల కేసులు అనగా 1.లక్ష్మీదేవీపేట, పాత్రుడు కాలనీలో జరిగిన దొంగతనం, 2 సాయినగర్, కొత్తూరు ప్రాంతంలో జరిగిన దొంగతనం.3 గవరపాలెం, నూకాంబిక ఆలయవీధిలో జరిగిన దొంగతనం అని, 2019 సంవత్సరంలో అనకాపల్లి రూరల్ పరిధిలోని కొండ కొప్పాక, ఎల్.ఆర్.ఎం కాలనీ, సిరసపల్లి, మారేడుపూడి వంటి ప్రాంతాలలో వరుస దొంగతనాలు తొమ్మిది కేసులకు సంభందించి తాటిపూడి శంకర్ (ఆటో డ్రైవర్, అగనంపూడి)కు శిక్ష విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, దర్యాప్తు అధికారులను, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మృణాళినిని అభినందించారు. నేరస్తులకు శిక్ష పడటం ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని, ఇది నేరాల నియంత్రణలో, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

## నియోజకవర్గంలో 5 రోడ్లు అభివృద్ధికి 10.71 కోట్లు నిధుల మంజూరు



**రావికమతం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజకవర్గం లో 5 రోడ్లు అభివృద్ధికి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు 10.71 కోట్లు నిధులు మంజూరు చేయించారని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండ నాయుడు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రోడ్లు అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు ప్రస్తుతం ఎమ్మెల్యే విజయవాడ నుంచి రోడ్లు మంజూరైన విషయం తనకు తెలియజేశారని చెప్పారు. బుచ్చయ్యపేట నుంచి కేపీ అగ్రహారం మట్టవానిపాలెం మీదుగా ఆర్ఐసి రోడ్డు వరకు ఉన్న తొమ్మిది కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి 2 కోట్ల 76 లక్షల రూపాయలు నిధులు మంజూరుకు జీవో నెంబర్ 64 బుధవారం పంచాయతీరాజ్ శాఖ విడుదల చేసిందని తెలిపారు. ఏపీ ఆర్ ఆర్ ఎస్ పి గ్రాంట్ నుంచి ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు విడుదల చేస్తున్నట్టు సంబంధిత ఉత్తర్వుల్లో పేర్కొన్నారని వివరించారు. అలాగే కె.వి రోడ్ నుంచి పెదమదిన, గున్నంపూడి వరకు ఉన్న తొమ్మిది కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి 1 కోటి 60 లక్షల రూపాయల నిధులు, చోడవరం నుంచి పి ఎస్ పేట మీదుగా తిమ్మన్నపాలెం వరకు ఉన్న రోడ్డు అభివృద్ధికి రెండు కోట్ల 35 లక్షల రూపాయలు, రాయప్రాజీపేట నుంచి అంబేరుపురం వరకు ఉన్న రోడ్డుకు రెండు కోట్లు రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. అతి త్వరలోనే ఈ రహదారుల అభివృద్ధి పనులు ప్రారంభం కనునాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బంటు శీను, మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

**● రీ సర్వే తప్పులను సరిదిద్దాలి ● రీ వెరిఫికేషను తరువాత పిర్యాదులు వస్తే కఠిన చర్యలులి ● తప్పులు లేని పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలి ● నూరుశాతం నీటి తీరువా వసూలు చేయాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** రీ సర్వేలో వచ్చిన పిర్యాదులపై రీ వెరిఫికేషను చేసి సరిచేసి, తప్పులు లేని పట్టాదారు పాసుపుస్తకాలను ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తహశీల్దార్లను ఆదేశించారు. రీసర్వే, రీ వెరిఫికేషను, పి.జి.ఆర్.ఎస్., రెవిన్యూ క్లినిక్, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, నీటితీరువా, సివిల్ సప్లయి తదితర అంశాలపై కలెక్టరు కార్యాలయం నుండి తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్లరు సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో రెవిన్యూ సంబంధిత అంశాలపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రీసర్వే లో వచ్చిన పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, రీ వెరిఫికేషను తరువాత పేరు, సర్వేనెంబరు, విస్తీర్ణం వివరాలలో తప్పులు లేని పాసుపుస్తకాలను భూయజమానులకు అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. రీ-వెరిఫికేషనులో క్షేత్ర స్థాయి అందికారులు పంపిన నివేదికలోని వివరాలను సరిచూసుకొని సంతృప్తి పొందిన తరువాత మాత్రమే తహశీల్దార్లు రిపోర్టు పంపించాలని, రీ-వెరిఫికేషను తరువాత భూసంబంధిత వివరాలు, పాసుపుస్తకాలలో తప్పులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పి.జి.ఆర్.ఎస్. మరియు రెవిన్యూ క్లినిక్ ద్వారా వచ్చే పిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, వివరాలను పిర్యాదుదారునికి తెలియజేయాలని, ఎండార్సుమెంటు కాపీ అందజేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో వివిధ విడతలలో చేపట్టిన రేసర్వే పనులు షెడ్యూలు ప్రకారం పూర్తిచేయాలన్నారు. రీ సర్వే సమయంలో రీ సర్వే, భూమ్ని వివరాలను భూయజమానులకు తప్పని సరిగా తెలియజేయాలని, అందుకు అన్ని రకాల మార్గాలను వినియోగించుకోవాలన్నారు. రీ సర్వేలో ప్రభుత్వ భూముల వివరాలను తప్పని సరిగా రికార్డులలో నమోదుచేయాలని తెలిపారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ పూర్తిచేయాలన్నారు. నీటి తీరువా వసూలు పూర్తిచేయాలని, గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి శతశాతం చెల్లింపులు జరిగేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. సివిల్ సప్లయికి సంబంధించి డిజిటల్ కార్డులన్నింటిని పంపిణీ పూర్తిచేయాలని, లక్ష్యం మేరకు రేషను షాపులు నెలవారీ తనిఖీలు చేయాలని, దీపం పథకానికి సంబంధించిన డబ్బులు పడని ఖాతాలకు డబ్బులు జమఅయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# కొండుపాలెంలో తహశీల్దార్ ఆదేశాలు బేఖాతరు

**- ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన ట్రెంచులు మాయం - దర్జాగా ప్రభుత్వ భూమిలో లే అవుట్ నిర్మాణ పనులు - చోద్యం చూస్తున్న రెవెన్యూ సిబ్బంది**



**అనకాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ అధికారులు భాధ్యతలను మరోసారి బహిరంగంగా ఎక్కిరించారు ఆక్రమణదారులు. మండలంలోని కొండుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిలో దర్జాగా లే అవుట్ నిర్మాణం జరుగుతున్నట్లు నేటి దినపత్రిక సూర్యలో 'కొండుపాలెంలో రియాల్టర్ బరితెగింపు' శీర్షికన కథనం ప్రచరితమైంది. అనంతరం తహశీల్దార్ ఆనందరావు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది స్వయంగా సదరు ఆక్రమణలు పరిశీలించి ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా రైతు గోర్జుకు ఇరువైపులా ట్రెంచులు తీయాలని ప్రయత్నించి ఒక వైపు తవ్వించగా సదరు ఆక్రమణదారులు స్పందిస్తూ మరోసారి సర్వే చేయించాలని కోరడంతో మరుసటిరోజు గ్రామ రైతుల సమక్షంలో సర్వే చేసి ఆక్రమణలు వాస్తవమేనని గుర్తించి మార్కింగులు చేసి ఫ్లెగ్గులు కూడా ఏర్పాటు చేశారు. మేమే ఆక్రమణలు స్వయంగా తొలగిస్తామని సదరు రియాల్టరు భూటకపు మాటలు చెప్పి రెవెన్యూ సిబ్బందిని మోసగించి నెలరోజులు గడవకమునుపే రెవెన్యూ అధికారులు తవ్వించిన ట్రెంచులను కప్పివేసి యథాతథంగా లే అవుట్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. మరి తహశీల్దార్ ఆదేశాలను సైతం లెక్కచేయక ఆక్రమణదారులు మరోసారి బరితెగించినా రెవెన్యూ సిబ్బంది కనీసం పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరుపట్ల గ్రామ రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కోటి రూపాయల విలువగల ప్రభుత్వ భూమి ఆక్రమణ అంటే రియాల్టర్ లతో రెవెన్యూ సిబ్బంది కుమ్మక్కు అయ్యారా? భారీస్థాయిలో నగదు ప్యాకేజీ తీసుకొని ట్రెంచులు కప్పించేశారా? లేక రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోనై ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారా? తహశీల్దార్ కు తెలియకుండానే సిబ్బంది చేతివాటం ప్రదర్శించారా? అనేది ఉన్నతాధికారులు దృష్టిసారించి వాస్తవాలను వెలికితీయాలని గ్రామ రైతులు కోరుతున్నారు. క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ఈ విషయమై తహశీల్దార్ ఆనందరావును వివరణ కోరగా మరోక్కసారి గోర్జుకు ఇరువైపులా ట్రెంచులు తవ్వించి సదరు రియాల్టర్ పై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

# చిట్టి బోయినపాలెంలో తాగునీరు, డ్రైనేజీ లేక ప్రజల ఇబ్బందులు

**- చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థుల విజ్ఞప్తి**

**అచ్చుతాపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం ఇరువాడ పంచాయతీ పరిధిలోని చిట్టి బోయినపాలెం గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా సరిగా లేకపోవడంతో పలువురు గ్రామస్థులు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరు వీధుల్లోనే నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమల సమస్యలు పెరిగి ఆరోగ్య ల తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన స్పందన లభించలేదని వారు వాపోయారు. గ్రామంలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.






## కలెక్టర్ సుడిగాలి పర్యటన



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** మండలంలోని కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు గంజి మాల దేవి బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. కలెక్టర్ కుమిలి లో ఉన్న వెల్నెస్ సెంటర్‌తో పాటు అంగన్వాడి కేంద్రంతో పాటు పూసపాటి రాగలవు ఉన్న జడ్పీ ఉన్నత పాఠ శాలను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు శాతంతో పాటు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు వారికి అందిస్తున్న పౌష్టికాహారం పై ఆరా తీశారు. అదేవిధంగా చిన్నారుల ఆరోగ్యంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు రక్తహీనతతో పాటు వారి బరువులను కూడా పరిశీలించి ఉద్యోగి సిబ్బందికి పలు సూచనలను కలెక్టర్ అందించారు. అదేవిధంగా మండలానికి విచ్చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి గొల్లపేటలో ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాలతో పాటు చోడవరం అగ్రహారం లో ఉన్న చౌక ధరల దుకాణాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసరాలతో పాటు బాలికలకు అందిస్తున్న పౌష్టికాహారం పై దేవి ఆరా తీశారు. అదే విధంగా చావడం అగ్రహారంలో ఉన్న చౌక ధరల డిపోలో ఉన్న సరుకులను తనిఖీ చేశారు. తూనికేల్ కాటాను కూడా పరిశీలించడంతో పాటు రేషన్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



## యునైటెడ్ ఫ్యామిలీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ఎంపీడీవో ఎస్.రామకృష్ణ**



**బాడంగి, ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యునైటెడ్ ఫ్యామిలీ సర్వేలో భాగంగా బుధవారం వీరసాగర గ్రామ సచివాలయ పరిధిలోని పిండ్రంగివలస గ్రామంలో జరుగుతున్న సర్వేను ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పరిశీలించారు ఈ సందర్భంగా సర్వేను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సచివాలయ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు సంక్షేమ విద్యా సహాయకులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో 100 శాతం వాలంటీర్ రిజిస్ట్రేషన్లు, లెర్నర్ మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఇందుకు గ్రామ పంచాయితీ పరిధిలోని వీవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ల సహకారం తీసుకొని సత్వరమే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఎంపీడీవో ఆదేశించారు. యునైటెడ్ ఫ్యామిలీ సర్వేకు సంబంధించి ఏ సచివాలయ ఉద్యోగికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. బాడంగి మండలంలో పనిచేస్తున్న అందరు ఉద్యోగులు తమకు కేటాయించిన క్లస్టర్లలో సర్వేను తప్పనిసరిగా 100% పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి





**రామభద్రపురం, ఫిబ్రవరి 4 (మేజర్.న్యూస్) :** మండలంలోని అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని మండల స్పెషలాఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ కోరారు. మండల పరిధిలోని కొండకెంగువ లేఅవుట్ లబ్దిదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఉగాదిలోపు గృహాలను పూర్తిచేయాలని తెలిపారు.

ప్రస్తుతం ఉన్న గ్రాంటుతోపాటు కూటమి ప్రభఎత్వం వచ్చిన తరువాత రూ.50వేలు అదనంగా ఇస్తుందని, దీనిని లబ్దిదారులు వినియోగించుకోవాలని కోరారు. అప్పటికీ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకపోతే పట్టాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కొండకెంగువ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సచివాలయంలో జరుగుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రజల నుంచి వస్తున్న గ్రీవెన్సు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. రత్నం, తహసిల్దార్ అజారఫీజాన్, హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలమాంబ ఆలయం వద్ద హ్యాండ్‌బోర్ ఏర్పాటు

**ఎమ్మెల్యే బేబీ నాయన సొంత నిధులతో రూ.1.50 లక్షల వ్యయం**



**బాడంగి, ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :** బాడంగి గ్రామంలోని బాడంగి పోలమాంబ గ్రామ దేవత నూతన ఆలయం వద్ద నీటి కొరత సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బేబీ నాయన తన సొంత నిధులతో సుమారు రూ.1.50 లక్షల వ్యయంతో హ్యాండ్‌బోర్‌ను బుధవారం తవ్వించారు. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కండి రమేష్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దల ద్వారా నూతన గ్రామ దేవత ఆలయం వద్ద తీవ్ర నీటి కొరత ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే బేబీ నాయన దృష్టికి తీసుకువచ్చారు. విషయాన్ని వెంటనే స్పందించిన ఆయన, ఆలయానికి అవసరమైన నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు అంగీకరించి, ఒక్కరోజులోనే హ్యాండ్‌బోర్ పనులను పూర్తి చేయించారు. ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకొని తక్షణ చర్యలు చేపట్టడం విశేషంగా నిలిచింది. గతంలో కూడా పోలమాంబ నూతన ఆలయానికి పెయింటింగ్ పనుల కోసం కావలసిన మొత్తం వ్యయాన్ని ఎమ్మెల్యే బేబీ నాయనే భరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బాడంగి గ్రామ ప్రజలు, పోలమాంబ గ్రామ దేవత భక్తులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే బేబీ నాయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇన్‌ఛార్జ్ వైద్యులు..

## సకాలంలో అందని పశువైద్య సేవలు..?

**పాడి రైతులుకు తప్పని అవస్థలు**



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో పశువైద్యశాలలో ఇన్చార్జి పశు వైద్యుల పాలన సిబ్బంది కొరత కారణంగా పశువులకు సకాలంలో వైద్యం అందడం లేదు. మండలంలో 35 గ్రామపంచాయతీల పరిధిలో పెదమానాపురం, దత్తిరాజేరు గ్రామాలలో రెండు పశు వైద్యశాలు, ఉన్నాయి. పెదమానాపురం క్లస్టర్ పరిధిలో 14 గ్రామాలు, అలాగే అనుబందంగా మరడాంలో గ్రామీణ పశు ఉపకేంద్రం ఉన్నాయి. దత్తిరాజేరు క్లస్టర్ పరిధిలో 21 గ్రామాలతోపాటు,అనుబందంగా కే కొత్తవలసలో గ్రామీణ ఉప కేంద్రం ఉన్నాయి.మొత్తంగా మండలం పరిదిలో వ్యవసాయ రంగం తర్వాత పశు పోషణ ప్రధాన జీవనోపాధిగా ఉంది. మొత్తంగా సుమారు 12,వేలు పశు సంపద, మరో 20వరకు గొర్రెలు, మేకలు, అలాగే కోళ్ల పరిశ్రమలు తద్వారా వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. అంతటి ప్రాధాన్యం కలిగిన పశు వైద్యంపై నిర్లక్ష్యం కొనసాగుతుంది. మండలంలో పెదమానాపురం, దత్తిరాజేరు వైద్యశాలో వైద్యుని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గజపతినగరం మండలం మరుపల్లి పశువైద్యాధికారి పెదమానాపురంలో, గజపతినగరం మండలం తుమ్ముకా పల్లి పశువైద్యాదికారి దత్తిరాజేరు వైద్యశాలలో ఇన్చార్జులుగా ఉన్నారు. పక్క మండలాల వైద్యులు ఇక్కడ ఇన్చార్జిల్ గా ఉండడంతో సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందక , తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాలలో సేవలందించేగోపాల మిత్రులు ద్వారా వైద్యం చేయించుకోవడం, వాళ్లు అధికంగా డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. తద్వారా పాడి రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్తాయిలో పశువైద్యులును నియమించాలని మండలంలోని పలు గ్రామాల పశుపోషకులు కోరుతున్నారు.

## కొత్త ఉపాధి చట్టం రద్దుకై సంతకాలు సేకరణ



**మెంటాడ,ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** మండలంలో జయితి, బిరసాడ వలస, మెంటాడ గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఏపీ కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు ఆధ్వర్యంలో ఉపాధి కొత్త చట్టం రద్దు చేయాలని సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పాత చట్టాన్ని కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వేతనదారులంతా ఐక్యంగా పోరాటంతోనే సాధ్యమని ఆయన అన్నారు. కొత్త చట్టం నిబంధనల మేరకు పనులు అడిగే హక్కు లేదని వేతనదారులకుఅవగాహన కల్పించారు. కొత్త ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని బుధవారం( నేడు) మండల కాంప్లెక్స్ ఆవరణలో ధర్నాకు ఉపాధి వేతనదారులంతా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేట్లు ఆర్ రాజు, సువ్వేటి నారాయణ, పాండ్రంకి గౌరి నాయుడు, పాండ్రంకి లక్ష్మి, కునుకు లీల,కేసలి కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మురళీమోహన్ కు గంటా అభినందన



**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ ప్రకటించిన ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మాగంటి మురళీమోహన్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. హైదరాబాద్ లో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ సినీరంగానికి సుదీర్ఘ కాలం సేవలందించిన మురళీమోహన్ కు పద్మశ్రీ ప్రకటించడం తెలుగు సినీ పరిశ్రమను గౌరవించు కోవడమేనన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన మురళీమోహన్ ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు.

## అపోలో ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

### – ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎం. ఎన్ హరేంద్ర ప్రసాద్



**ఆరిలోవ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం "యునైటెడ్ బై యూనిక్" థీమ్ కు అనుగుణంగా కాళీమాత టెంపుల్ నుండి వైఎంసిఏ వరకు 'మూవ్ ఫర్ లైఫ్' అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంద్ర ప్రసాద్ హాజరై జెండా ఊపి క్యాన్సర్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహనను ఆసుపత్రి గోడలకు మించి తీసుకెళ్లడంలో సమాజంలోనికి నివారణ ఆరోగ్య కార్యక్రమాలలో నిమగ్నం చేయడంలో అపోలో క్యాన్సర్ సెంటర్ నిరంతర ప్రయత్నాలను ఆయన ప్రశంసిస్తూ దానితో పాటు ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, కృషిని తెలియజేశారు. అపోలో వైద్యులు మాట్లాడుతూ.. ప్రతి క్యాన్సర్ ప్రయాణం ప్రత్యేకమైనది అయినప్పటికీ ముందస్తు రోగి నిర్ధారణ సకాలంలో క్యాన్సర్ వైద్యం వైద్యునితో సంప్రదింపులు, స్క్రీనింగ్ ఫలితాలు, ఆధారిత చికిత్స రోగి పరిస్థితిని ఘననీయంగా మెరుగుపరుస్తాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ తో పాటు అపోలో సి ఓ ఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్ అపోలో క్యాన్సర్ సెంటర్ ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీలను ప్రారంభించారు. ఈ ఉచిత ప్యాకేజీలు ఫిబ్రవరి 28 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యులు డాక్టర్ రాకేష్ రెడ్డి బోయ, డాక్టర్ వెంట్రపాటి ప్రదీప్ , డాక్టర్ ఎం పి ఎస్ చంద్ర కళ్యాణ్, డాక్టర్ సమన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



**ఆరిలోవ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,12వ వార్డు సూర్య తేజ నగర్ లో మంచి నీటి కొళాయిపైపులు కొరకు సుమారు 50 లక్షల జీవీఎంసీ విఐయంతో బిటి ర్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రయినేజి కి సుమారు 20లక్షలు తో శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు శంకుస్థాపన చేశారు. బీసీ కాలనీ కొండపై సుమారు1,60,లక్షలు తో నిర్మాణం లో ఉన్న రక్షణ గోడ ను పరిశీలించి పనులు వేగవంతం చేయాలనీ జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. కొండపై మెట్లు, రోడ్లు నూతనంగా నిర్మాణం కొరకు వెంటనే ప్రతిపాధనలు తయారు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసి రావు, అధ్యక్షులు ఒమ్మి పోలరావు, ఇంచార్జి గాడి సత్యం, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మిపోలరావు, వార్డ్ కార్యదర్శి పోతిన భరత్, 11వ వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు, టిడిపి నాయకులు క్యాటరింగ్ కాకి గంగరాజు , నాయకులు ఎస్.కె రహమాన్, పలపాల శ్రీను,నమ్మి గణేష్, గోలగాని రాంబాబు, రాపర్తి గణపతి, దువ్వి సంతోష్,కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ఐఎఫ్ఆర్ కు విశాఖ సర్వసన్నద్ధం..

- ఐఎఫ్ఆర్-2026కు పటిష్టమైన్ ఏర్పాట్లు
- ఉన్నతస్థాయి సమీక్షలో కలెక్టర్,సీపీ అధికారుల కు ఆదేశాలు
- లక్షలాది మంది హాజరుతో మహా వేడుక
- భద్రత,ట్రాఫిక్‌పై కట్టుదిట్ట చర్యలు
- ప్రముఖుల రాకతో హై అలర్ట్
- సిటీ పరేడ్‌కు విస్తృత ఏర్పాట్లు
- బీచ్ రోడ్ సుందరీకరణకు వేగం





(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష-2026 (ఐఎఫ్ఆర్), మిలాన్, అంతర్జాతీయ సిటీ పరేడ్ కార్యక్రమాలను ఎలాంటి లోపాలూ లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక వసతులు, వైద్య సేవల కల్పనలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండియన్ నేవీ, పోలీసు, కోస్ట్ గార్డు, వీఎంఆర్డీఏ, ఇతర విభాగాల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోస్ట్ గార్డు డీఐజీ రాజేష్ మిత్తల్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఈ కార్యక్రమాలకు భారత రాష్ట్రపతి, రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రెండు నుంచి మూడు లక్షల మంది ప్రజలు కార్యక్రమాలను వీక్షించేందుకు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ సమగ్ర భద్రతా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. కార్యక్రమాల షెడ్యూల్ స్పష్టం ఫిబ్రవరి 17న రాష్ట్రపతి రాకతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, 18న నౌకాదళ ఫ్లీట్ రివ్యూ, 19న ఉదయం మిలాన్ ప్రారంభోత్సవం, అదే రోజు సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులో అంతర్జాతీయ సిటీ పరేడ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సిటీ పరేడ్‌కు విస్తృత ఏర్పాట్లు సిటీ పరేడ్ మార్గమంతా ఎల్ఈడి స్క్రీన్లు, పీఏ సిస్టమ్, గ్యాలరీలు, బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీఎంఆర్డీఏ పార్క్, వైఎంసీఏ, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లను హోల్డింగ్ ఏరియాలుగా వినియోగించుకోవాలని తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటులో స్పష్టత ఉండాలని, ప్రజలకు తగిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య, అగ్నిమాపక సేవలపై దృష్టి వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, పరిశుభ్రత చర్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బీచ్ రోడ్ సుందరీకరణ, డెకరేటివ్ లైటింగ్, శుభ్రత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 17 నుంచి కంట్రోల్ రూమ్ పూర్తి స్థాయిలో పనిచేస్తుందని, అవసరమైతే కార్యక్రమ వేదికల వద్ద ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. బస్సు, స్టాళ్ల ఏర్పాట్లపై సూచనలు ప్రజల రాకపోకల సౌలభ్యం కోసం బస్సులను జగదాంబ నుంచి పార్క్ హోటల్ జంక్షన్ వరకు నడపాలని సూచించారు. మిలాన్ విలేజ్, క్రూయిజ్ ప్రాంతాల వద్ద స్టాళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సంయుక్త క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. సీసీటీవీ, నో-డ్రోన్ జోన్ అమలు : సీపీ ప్రజా భద్రత దృష్ట్యా సీసీటీవీ కెమెరాలు, నైట్ విజన్ పరికరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా లైవ్ మానిటరింగ్ చేయాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. నో-డ్రోన్, నో-కైట్ జోన్‌ను కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. పార్కింగ్ ప్రాంతాలు, ప్రముఖుల రాకపోకలు జరిగే ప్రధాన రహదారుల్లో తగిన లైటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు.

# క్యాన్సర్ పై యువ పరిశోధకులు దృష్టి సారించాలి

### • గీతం రిజిస్ట్రార్ గుణశేఖరన్ వెల్లడి



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వల్ల ఏర్పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడంలో, మరణాల శాతాన్ని నియంత్రించడంలో ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం మరియు అందుబాటులో వైద్య సేవలు అందించడం అత్యంత కీలకం అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని జీవ శాస్త్రాల (లైఫ్ సైన్సెస్) విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలిదశలో, ఖచ్చితమైన మరియు ఆర్థిక భారం కాని విధంగా క్యాన్సర్ నిర్ధారణ జరిపి చికిత్స ప్రారంభించడం వల్ల దీర్ఘకాలిక జీవన అవకాశాలను మెరుగుపరచడంతో పాటు మరణాల శాతాన్ని తగ్గించ వచ్చునని ఆయన పేర్కొన్నారు. క్యాన్సర్ పరిశోధన రంగంలో నూతన ఆవిష్కరణలకు విస్తృ?తతమైన అవకాశాలు ఉన్నాయని ఈ దృష్ట్యా భారతదేశంలోని యువ పరిశోధకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరక్టర్ మరియు చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వి.మురళీకృష్ణ మాట్లాడుతూ భారత్‌లో క్యాన్సర్ మరణాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ఇటీవల కాలంలో కొన్ని గుండె సంబంధిత వ్యాధులతో పోలిస్తే క్యాన్సర్ మరణాలు శాతం మరింత వేగంగా పెరుగుతోందని తెలిపారు. సర్వసాధారణ ఆరోగ్య సమస్యగా గర్భాశయ క్యాన్సర్‌ను నిర్మూలించేందుకు రూపొందించిన ప్రపంచ వ్యూహం అమలులో భాగంగా ఇప్పటికే 140 కి పైగా దేశాలు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్.పి.వి) టీకాను తమ జాతీయ టీకా కార్యక్రమంలో చేర్చాయని ఆయన గుర్తుచేశారు. క్యాన్సర్ నివారణ కోసం భారత్ కూడా ఈ దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వేక్సినేషన్ కార్యక్రమాన్ని సరైన విధంగా అమలు చేస్తే హెచ్‌పివి టీకా ద్వారా భవిష్యత్తులో సుమారు 6 కోట్ల మంది ప్రాణాలను రక్షించవచ్చు అని ఆయన వెల్లడించారు. క్యాన్సర్ గుర్తింపు, చికిత్స మరియు నిర్వహణలో వ్యక్తిగత అవగాహన కీలకమని అది ప్రాణాలను కాపాడే అంశంగా మారుతుందని ఆయన చెప్పారు. మెడికవర్ ఆసుపత్రి రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పి.వెంకట కృష్ణ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్స విధానాలు అభివృద్ధి చెందుతున్నప్పటికి దేశలో పెరుగుతున్న వృద్ధాప్య జనాభా కారణంగా క్యాన్సర్ బారం మరింత పెరుగుతోందని అన్నారు. ప్రతి క్యాన్సర్ రోగి ప్రత్యేకమైనవాడని, వేర్వేరు జన్యు మార్పులు, కణిత లక్షణాలు మరియు వైద్య చరిత్ర ఉండటం వల్ల శరీర తత్వాన్ని బట్టి టార్గెట్ థెరిపి వంటి వ్యక్తిగ వైద్య విధానాలు అవసరమని ఆయన స్పష్టం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిమా ఎస్.దాధిచి గీతం విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న క్యాన్సర్ సంబంధిత పరిశోధన ప్రాజెక్టులను వివరించారు. కార్యక్రమంలో జీవశాస్త్రాల విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎమ్.రామారావు గీతంలో దాదాపు 15 రకాల కేన్సర్‌లపై పరిశోధనలు జరుగుతున్నాయని వెల్లడించారు. జీవ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ నీరజ్ కుమార్ మిశ్ర, డాక్టర్ ఎ.కృష్ణచైతన్య, డాక్టర్ పి.వాసుదేవరాజు, ప్రొఫెసర్ సురేఖ, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు. గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రి ఆధ్వర్యలో కేన్సర్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. జిమ్‌సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కేన్సర్ పరీక్షా మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.

# ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలి



**జలుమూరు, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నుండి ఎటువంటి నిర్దిష్టమైన స్పందన అధికారికంగా లేనందున ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో పేరుకుపోయిన బకాయిలు చెల్లింపు విషయములో తీవ్ర ఆవేదన నెలకొని ఉన్నదని తెలిపారు. కొన్ని సంఘాలు భజన సంఘాలు ప్రభుత్వముతో చర్చించేసాము,వేల కోట్లు బకాయిలు చెల్లింపులు అయిపోయాయి అని అనుకోవడమే తప్పు చేసేది ఏమీ లేకపోయింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సిమ్మ సోమేశ్వరరావు " భజనతో కాదు బాధ్యతతో– పార్టీలతో కాదు ప్రభుత్వంతో " అన్న మన సంఘ మూల సూత్రాన్ని అనుసరించి యావత్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పక్షాన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించదలసాము. అందులో భాగముగా ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల తేదీలను రాష్ట్ర మంత్రి మండలి మంగళవారం ఖరారు చేసిన నేపథ్యంలో, ఉద్యోగులకు ఇప్పటికే మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న బకాయిలు,అలాగే మంజూరు చేయవలసిన ఆర్థిక ప్రయోజనాలు సిట్టింగ్ లేదా విశ్రాంతి న్యాయమూర్తి నేతృత్వంలో పిఆర్సి కమిషన్ ఏర్పాటు, నాలుగు విడతల డీఏలు, మధ్యంతర భృతి మొదలగు అంశాలు 2026 –27 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి 14న ప్రవేశపెట్టే బడ్జెట్లో నిర్దిష్టమైన కేటాయింపులు చూపాలి, లేదా ప్రత్యామ్నాయమైన పరిష్కారంపై ప్రభుత్వం చూపాలి. తాము అధికారులకు స్తే సిపిఎస్, ఓపిఎస్, డిఏ బకాయిలు, పాత పెన్షన్ అమలు చేస్తామని ఎన్నికల హామీలో ఇచ్చారన్నారు. ఈ విధానాలను పరిశీలించి, సమీక్షించి సంవత్సరములోగా ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపిస్తామన్న తమ ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర శాసనసభలో/ శాసనమండలలో మా ప్రతినిధిగా బలముగా గళం వినిపించాలని, ప్రభుత్వ సానుకూలముగా స్పందించేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ద్వారా తమ క్యాంప్ కార్యాలయంలో అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి మాసపు సంతోష్ కుమార్, మండల అధ్యక్ష,కార్యదర్శులు కింజరాపు నరసింహమూర్తి,కొండలరావు, జ్యోతి కిరణ్,మహిళా విభాగం ప్రతినిధులు,పెన్షనర్ల విభాగం ప్రతినిధులు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అవగాహన ద్వారా క్యాన్సర్‌ను అడ్డుకుందాం

**– మంచి ఆహార నియమాల ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకుందాం – ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ను ఎదుర్కొందాం – ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ముందస్తు అవగాహన ద్వారా క్యాన్సర్‌ను జయించవచ్చని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలో బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీలు జేమ్స్, కిమ్స్ సంస్థ నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అవగాహన ర్యాలీ ప్రారంభించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ప్రాణాంతకరమైన క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా మేల్కొని పరిశీలన నిర్వహించి నివారణ చికిత్సను ప్రారంభిస్తే త్వరగా కోలుకోవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఆహార నియమాలు పాటిస్తూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. తొందరగా ప్రాథమిక స్థాయిలో గుర్తించినప్పుడు నివారణ చేయొచ్చని, ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ ను జయించవచ్చని, ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహార నియమాలు పాటిస్తూ క్యాన్సర్ ను తరిమి కొడదామని పేర్కొన్నారు. క్యాన్సర్ లక్షణాలపై అవగాహన ఎంచుకోవాలని సూచించారు. వైద్యులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక జిల్లా పోలీసు స్పోర్ట్స్ & గేమ్స్ మీట్...

**– పోలీసు ఉద్యోగులలో ఐక్యత, సమన్వయానికి క్రీడలే ప్రతీక – ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది : జిల్లా ఎస్పీ**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** పోలీసు ఉద్యోగులలో ఐకమత్యం,జట్టు సమన్వయం, శారీరక–మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తండేవలసలో గల పోలీస్ శిక్షణ కేంద్రం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వార్షిక జిల్లా పోలీసు స్పోర్ట్స్ ఉ గేమ్స్ మీట్––2025 ప్రారంభ వేడుకలకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ముందుగా జిల్లా ఎస్పీ పోలీసు క్రీడాజ్యోతిని వెలిగించి,గాలిలోకి శాంతికి చిహ్నంగా పావురాలు, బెలూన్లు ఎగురవేసి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం వివిధ క్రీడా పోటీలకు ప్రారంభ సంకేతం ఇచ్చారు. ఈ వార్షిక క్రీడా పోటీలు మూడు రోజుల పాటు నిర్వహించనుండగా, శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖకు చెందిన శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ సబ్ డివిజన్లు, పోలీసు కార్యాలయం, ఆర్మ్డ్ రిజర్వ్, ఎస్‌టిఎఫ్, హోంగార్డ్స్ విభాగాలకు చెందిన మొత్తం ఏడు జట్లు వివిధ క్రీడాంశాల్లో పోటీపడి తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నాయి. ఈ వార్షిక క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో పురుషుల 400 మీటర్ల పరుగు, పురుషులు – మహిళల 100 మీటర్ల పరుగు,వంటి పోటీలను జిల్లా ఎస్పీ ప్రారంభించి, విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు, సిబ్బంది క్రీడాకారులకు అభినిందచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు విధులు సాధారణంగా ఒత్తిడితో కూడుకున్నవి. అలాంటి పరిస్థితుల్లో క్రీడలు మనకు శారీరక ఉత్సాహంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తాయిని ప్రతి ఒక్కరూ క్రీడాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.క్రీడా మైదానంలో ఉన్నప్పుడు విధులు,ఒత్తిడి పూర్తిగా మర్చిపోయి, జట్టు స్ఫూర్తితో విజయం వైపు ముందుకు సాగుతామని తెలిపారు.స్పోర్ట్స్ ద్వారా జట్టు సమన్వయం, పరస్పర అవగాహన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయిన్నారు. ఇవే లక్షణాలు పోలీసు విధుల్లో కూడా అత్యంత అవసరం అని అన్నారు. ప్రతి సబ్ డివిజన్,పోలీసు కార్యాలయంకు చెందిన అధికారులు, సిబ్బంది, ఎస్‌టిఎఫ్, హోంగార్డులు అందరూ ఆసక్తితో పాల్గొని, ఈ క్రీడా పోటీలను స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహించాలి.అలాగే క్రీడాకారులు అందరూ ఆరోగ్యంగా, క్రమశిక్షణతో, స్నేహపూర్వక వాతావరణంలో పోటీల్లో పాల్గొని ఈ మూడు రోజుల క్రీడా సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.వార్షిక స్పోర్ట్స్ ఉ గేమ్స్ మీట్‌లో భాగంగా అథ్లెటిక్స్,వాలీబాల్, బ్యాడ్మింటన్,కబాడీ,క్రికెట్, బాస్కెట్ బాల్,షాట్ పుట్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్,వంటి వివిధ క్రీడా పోటీలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. చివరగా జిల్లా ఎస్పీ క్రీడల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేసి, క్రీడా స్ఫూర్తిని నింపారు. ఈ వార్షిక క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో అదనపు ఎస్పీలు కె.వి. రమణ, పి. శ్రీనివాసరావు, డీఎస్పీలు సీహెచ్. వివేకానంద్, లక్ష్మణరావు,షేక్ సహబజ్ అహ్మద్, శేషాద్రి, శ్రీ గోవిందరావు, పలువురు సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.




# పురపాలక సంఘ అభివృద్ధే ప్రధాన అజెండా

**: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష – పలు వార్డులలో జరిగిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం**



**పలాస, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. బుధవారం ఉదయం పురపాలక సంఘ పరిధిలోగల పలు వార్డులలో జరిగిన అభివృద్ధి పనులకు ఆమె ప్రారంభించారు. 17వ వార్డు లో 20 లక్షల రూపాయలు, 13వ వార్డులో నాలుగు లక్షల రూపాయలు, ఐదవ వార్డులో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ లను ప్రారంభించారు. ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులకు ఆమె చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పురపాలక సంఘ పరిధిలో గల అన్ని వార్డులను సమాన ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. పురపాలక సంఘం లో త్రాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ళ. గిరిబాబు,కమిషనర్ ఇ.శ్రీనివాసులు, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, 17 వ వార్డు కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్,లొడగల కామేశ్వరరావు, గురుటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు,మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్త, బడ్డ నాగరాజు, డొక్కరి శంకర్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శత శాతం ఫలితాల గురించి కృషి చేయాలి ఎమ్మార్వో



**జలుమూరు, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలోని చల్లవానిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంనకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మార్వో జే రామారావు ఆదరయ్యారు. సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు ఎన్ నిర్మలాదేవి వ్యవహరించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ 10వ తరగతిలో శత శాతం పరీక్షా ఫలితాలు గురించి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ నెల రోజులు సబ్జెక్ట్స్ యొక్క రివిజన్లను చక్కగా చేస్తే మంచి ఫలితాలు రావచ్చు అని పేర్కొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు 100 డేస్ ప్లాన్ అమలు, దాని యొక్క ఉపయోగాలు గురించి మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరం,ఎంవీఆర్ఎస్ ప్రసాద్ రావు,ప్రధానోపాధ్యాయులు చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చల్ల దుర్గాప్రసాదరావు పాల్గొన్నారు.




## మండల తహశీల్దార్ ప్రసన్నకుమార్‌కు సమ్మెనోటీసు అందజేసిన వీఆర్ఏలు



**సీతానగరం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అని నినాదంతో ఫిబ్రవరి 12జాతీయ సమ్మె లో గ్రామ సేవకులు పాల్గొంటారని, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ ప్రసన్నకుమార్‌కి సమ్మెనోటీసు అందజేసారు. ఈ సందర్భంగా సిఐటియు మండలకార్యదర్శి గవర వెంకట రమణ మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ రద్దు చేయాలి, గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీసం 26వేలు వేతనం ఇవ్వాలి, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు నైట్ వాచ్మెన్,అటెండర్, కంప్యూటర్ పరేటర్ పదోన్నతులు కల్పించాలి, కార్మిక చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని, కార్మికులకు నష్టం కలిగి,కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోట్లు రద్దు చేయాలని, సమస్యలు పరిష్కారంకై ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో వీఆర్ఏలు కూడా భాగస్వాములు అవుతారని తెలియజేశారు.

# డోలీ మోతలకు ఇక చెల్లు చీటి

**– నాలుగు కోట్ల 78లక్షలతో 12 డోలీ రోడ్‌లు నిర్మాణం – కొండకోనల్లో రోడ్లకు మహర్దశ**

**– గిరిజన గ్రామాల్లో రోడ్లకు ఎమ్మెల్యే జయకృష్ణ శంకుస్థాపనలు**





**సీతంపేట మేజర్ న్యూస్ ఫిబ్రవరి 4 :** సీతంపేట ఏజెన్సీలో ఇకపై డోలీలకు చెక్ పెట్టనున్నారు. ప్రజా క్షేత్రంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ బుధవారం పర్యటించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నాలుగు కోట్ల 78లక్షలతో 12 డోలీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసారు.

మొత్తం 12 పనులకు నిధులు కేటాయించారు. జెట్టి రోడ్డు నుండి అమిరామానుగూడ (3 బిట్లు) : 120 లక్షలు. జగతపల్లి నాయుడు గూడ – జాతపు జగతపల్లి (2 బిట్లు): రూ.80 లక్షలు .

కొండాడ రోడ్డు – చీడిమానుగూడ (3 బిట్లు): రూ.118 లక్షలు, పాండ్ర జెట్టి రోడ్డు – జలుగుగూడ (2 బిట్లు): రూ.80 లక్షలు , పాండ్ర జెట్టి రోడ్డు – అంటిమానుగూడ: రూ.40 లక్షలు ఎగువ దారబందం – నడిమిదారబందం: రూ.40 లక్షలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఐ పవన్, నాగేశ్వరరావు, ప్రసాదు, ప్రకాష్, ప్రభు కుమార్, రాజారావు, చంద్ర రావు, మరియు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొని, తమ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగ కరాటే క్రీడాకారుడు లింగాల రమేష్ కుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర







**పార్వతీపురం, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి దివ్యాంగుల కరాటే పోటీల్లో సత్తా చాటిన ఒడిస్సాకు చెందిన లింగాల రమేష్ కుమార్ ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఘనంగా సత్కరించారు. ఇటీవల కోయంబత్తూర్లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రమేష్ కుమార్ అత్యంత ప్రతిభ చూపి అవార్డు సాధించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పార్వతీపురం వచ్చిన రమేష్ కుమార్ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను కలిసి తాను సాధించిన అవార్డును చూపించారు. దీంతో రమేష్ కుమార్ ప్రతిభా పాటవాలను ప్రశంసించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర అతన్ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అలాగే అతను సాధించిన అవార్డుతో రమేష్ కుమార్ ను మరోసారి సత్కరించారు. రమేష్ కుమార్ కు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఉన్నత స్థానాలు అధిరోహించాలని, మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. నేటి యువత రమేష్ కుమార్ ను ఆదర్శవంతంగా తీసుకుని అన్ని రంగాల రాణించాలని ఉద్బోధించారు.

## పర్యాటక రంగంలో మరో మణిహారం మహా లొద్ద

**జిల్లా పర్యాటక రంగంలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం**

**నేడు మహాలొద్ద జలపాతం ప్రారంభోత్సవం**

**పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి**



**పార్వతీపురం, ఫిబ్రవరి 04: మేజర్ న్యూస్ :** ప్రకృతి ఒడిలో పరవళ్లు తొక్కే జల పాతాలకు నిలయమైన మన్యం జిల్లా పర్యాటక రంగంలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడించారు. మహాలొద్ద జలపాతం ప్రారంభోత్సవంపై బుధవారం ఆయన ఛాంబరులో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే అత్యంత ఎత్తైన, ఆకర్షణీయమైన జలపాతాల్లో ఒకటిగా పేరుగాంచిన 'మహాలొద్ద' జలపాతాన్ని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గురువారం అధికారికంగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ట్రెక్కింగ్ చేసే సాహసికులకు, ప్రకృతి ప్రేమికులకు మరియు అడ్వెంచర్ పర్యాటకులకు ఈ జలపాతం సరికొత్త అనుభూతిని అందిస్తుందని తెలిపారు. సాహస యాత్రికులకు ఇది స్వర్గధామమని అన్నారు.స్థానిక గిరిజనుల ఆధ్వర్యంలో 'కమ్యూనిటీ డ్రివెన్ టూరిజం' పద్ధతిలో ఇక్కడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని, దీనివల్ల స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నట్లు కలెక్టర్ వివరించారు. పర్యాటకుల సౌకర్యార్థం ఇక్కడ ఒక అధునాతన గెస్ట్ హౌస్ నిర్మాణానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా నందా గ్రామం నుంచి యువత భారీ బైక్ ర్యాలీతో జలపాతం వద్దకు చేరుకోనుందని, పర్యాటకుల కోసం స్థానికంగా జీపులను కూడా అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని ఇతర జలపాతాలకు తలమానికంగా నిలిచే ఈ మహాలొద్ద జలపాతాన్ని పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు సందర్శించి ఆనందించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఏనుగుల గుంపుతో పంట పొలాలకు, మిల్లులో ధాన్యానికి నష్టం





**సీతానగరం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :** మండలంలో గత వారంరోజులనుండి ఏనుగులు గుంపు తామరకండి, బక్కుపేట, రేపటివలస తదితర గ్రామాల్లో సంచరిస్తుండడంతో పంట పొలాలకు తీవ్రనష్టం కలుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వస్తున్నారూతప్ప ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుకాలం పాటు పండించిన పంటలు కళ్ళముందే ఏనుగుల వలన నష్టపోతుండడంతో తమను ఎవరు ఆదుకుంటారని ప్రశ్నిస్తున్నారు. రైతాంగాన్ని ఆదుకోవాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని చినబోగిలిబి తామరకండి గ్రామాల మధ్య ఉన్న శ్రీవెంకట సూర్య మోడరన్ రైస్ మిల్లులో గత మూడురోజులుగా రాత్రిపూట ఏనుగుల గుంపు విచ్చేసి ఆరు బయట ఉన్న దాదాపు 300 బస్తాలకు పైగా దాన్ని బస్తాలను చించి నష్టపరిచాయని బిల్లు యజమానులు రవికుమార్ సత్తిరాజులు తెలిపారు. అధికారుల దృష్టికి సమస్యను కూడా తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ఏదేమైనా ఏనుగులు గుంపును సీతానగరం మండలం నుండి తరలించే చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత రైతాంగం వేడుకుంటుంది. ఇక్కడ నీటి సౌకర్యం, పంటలు, మిల్లులు ఒకే దగ్గర ఉండడంతో ఏనుగులు కదలడం లేదని స్థానికులు చెబుతున్నారు.

# నీటి వినియోగదారుల సంఘాల సమావేశపు బస్సు ప్రారంభం

**– జెండా ఊపి నీటి సంఘాల సమావేశపు బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



**పార్వతీపురం, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** అమరావతి సచివాలయంలో గురువారం నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పార్వతీపురం నియోజకవర్గంలోని బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాల్లోని నీటివినియోగదారుల సంఘాల అధ్యక్షులు బుధవారం పార్వతీపురం నుంచి ప్రత్యేక బస్సుల్లో అమరావతికి పయనమయ్యారు.

ఈ బస్సులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ బుధవారం మధ్యాహ్నం టిడిపి కార్యాలయం వద్ద జెండా ఊపారు. కొద్దిసేపు ఈ బస్సులో నీటి వినియోగ దారుల సంఘాల అధ్యక్షులతో ప్రయాణించి వీరికి ఎమ్మెల్యే కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆళ్ల శ్రీనువాసురావు, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది గృహ ప్రవేశాల లక్ష్య సాధనకు
# చర్యలు వేగవంతం చేయాలి



**బాడంగి, ఫిబ్రవరి 4, (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉగాది గృహప్రవేశాలకు సంబంధించి బాడంగి మండలంలో ప్రగతిలో ఉన్న గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో హౌసింగ్ శాఖ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, లక్ష్యాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో ప్రస్తుతం ఇంప్రోగ్రెస్‌లో ఉన్న గృహాలు మొత్తం 128 కాగా, వాటిలో 101 ఇళ్లను ఉగాది గృహప్రవేశాల లక్ష్యంగా నిర్ధారించామని తెలిపారు. వీటిలో బేస్‌మెంట్ లెవల్ 21, బేస్ లెవల్ 61, లింటెల్ లెవల్ 26, రూఫ్ లెవల్ 18, రూఫ్ కాస్టింగ్ 2 గృహాలు ఉన్నట్లు వివరించారు. సచివాలయం వారిగా పరిశీలిస్తే, ఓన్ సైట్‌లో 44 ఇళ్లు, లేఅవుట్‌లో 85 ఇళ్లకు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో షేర్ చేయడం జరిగిందన్నారు. కావున తమ పరిధిలోని లబ్ధిదారులను ప్రోత్సహించి, నిర్మాణ దశల అప్‌డేషన్‌లు తప్పనిసరిగా పూర్తిచేయించాల్సిందిగా హౌసింగ్ సిబ్బందికి సూచించారు. ఉగాది నాటికి గృహప్రవేశాల లక్ష్యం సాధించేలా సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పనులు పూర్తిచేయాలని ఎంపీడీవో స్పష్టం చేశారు.

## బాల్యవివాహల నిర్మూలనే ద్యేయంగా
## అందరూ పాటుపడాలి సూపర్ వైద్యులుకృష్ణకుమారీ






**రామభద్రపురం (మేజర్..న్యూస్) :** బాల్యవివాహల నిర్మూలనే ద్యేయంగా అందరూ పాటుపడాలని సూపర్ వైద్యులు.కృష్ణకుమారికోరారు. బుధవారం తారాపురం.గ్రామాల్లో ఉపాధిహామీ పథకం.జరుగుతున్న గ్రామస్తులతో అవగాహన సదస్సులు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ 100రోజులు కార్యక్రమము భాగంగా బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విముక్తి భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన లక్ష్యంగా చేసుకొని ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.బాల్య వివాహాల కారణంగా జరిగే నష్టాలను స్థానికులకు వివరించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని విద్యుపైన దృష్టి సారించాలని ఆమె కోరారు.ప్రస్తుతం విద్యా ప్రమానా లు మెరుగుగా ఉంటే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. మీ పిల్లలు భవిష్యత్తు నాశనం చేయకుండా ఉన్నత లక్ష్యాలు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నియంతలా వ్యవహరిస్తున్న కూటమి పెద్దలు.!

### - వైసీపీ నేతలపై దాడులు అందులో భాగమే - అరాచకపాలనతో ప్రజలు బెంబేలు
### - వచ్చేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమే - వైకాపా జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మణరావు



**మెరకముడిదాం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో డైవర్షన్ రాజకీయాలకు చంద్రబాబు ఆద్యుడని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి రేగిడి లక్ష్మణరావు అన్నారు. తప్పులు చేస్తూ అవి బైటపడిన ప్రతిసారీ ప్రజల దృష్టి మరల్చేందుకు రకరకాల విన్యాసాలు చేస్తుంటారని విమర్శించారు. తాజాగా రాష్ట్రంలో వైసీపీ నాయకులపై కేసులు, దాడులు, గృహ దహనాలు వంటి భయానక వాతావరణం అందులో భాగమేనని ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మేజర్ న్యూస్ సూర్యతో మాట్లాడుతూ, వైసీపీ హయాంలో తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి అబద్ధాలు ప్రచారం చేశారని, అయితే, సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని సిట్ నివేదికలో లడ్డులో జంతువుల కొవ్వు ప్రస్తావనే చేయలేదని లక్ష్మణరావు గుర్తు చేశారు. దీంతో, ఇరుకునపడ్డ చంద్రబాబు, దీన్నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు తనకు వెన్నతో పెట్టినవిద్యవంటి డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారని విమర్శించారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలపై అంబటి రాంబాబు విచారం వ్యక్తం చేసినప్పటికీ ఆయన ఇంటిపై భయానకదాడులు జరిపించి బీభత్స వాతావరణం సృష్టికి కారకులయ్యారని దుయ్యబట్టారు.

జోగిరమేష్ పైనా, ఆయన ఇంటిపైనా కూడా ఇటువంటి దాడులు చేయించారని ధ్వజమెత్తారు. ఇంటిపై పెట్రోల్ బాంబులు విసిరి కుటుంబ సభ్యులకు ప్రాణహాని తలపెట్టారని లక్ష్మణరావు విరుచుకుపడ్డారు.. ప్రజలు అన్నివిషయాలను గమనిస్తున్నారని లక్ష్మణరావు అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో భ్రమలు తొలగి మళ్ళీ వైసీపీ ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. హామీల అమలులో కూటమి సర్కారు పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని జోస్యం పలికారు. అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని లక్ష్మణరావు ధీమా వ్యక్తం చేశారు. కూటమి పెద్దలకు వడ్డీతో సహా బదులు తీర్చుకుంటామని లక్ష్మణరావు హెచ్చరించారు.

# పార్టీ బలోపేతానికి కమిటీలు బాధ్యతగా ఉండాలి



**గుర్ల, ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** గ్రామస్థాయిలో పార్టీ బలోపాతానికి కమిటీలు బాధ్యతగా ఉండాలని రాష్ట్ర వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి సూర్యనారాయణరాజు, మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు.బుధవారం గుజ్జింగ వలస గ్రామంలో మన కుటుంబం మన కార్యకర్త కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కమిటీల నియామకం లో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కమిటీలు సమర్ధవంతంగా పనిచేయాలని, గ్రౌండ్ పార్టీ బలం పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. డేటా సేకరణలో ఎలాంటి ఆలస్యం జరగకుండా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎదుర్కొని,మన పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రభుత్వం యొక్క మోసాలను ప్రజలకు తెలియజేస్తూ,పార్టీకి వెన్నుదన్నుగా ఉంటున్న నాయకులకు,కార్యకర్తలకు రాబోయే రోజుల్లో తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మల పార్టీ నేతలు జడ్పిటిసి సీర.అప్పలనాయుడు, డిఎల్ డిఏ చైర్మన్ బంగారు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కింగ్ మధుసూదన్ రావు వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, మాజీ ఎంపీపీ అట్టాడ రామకృష్ణ, గూడెం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఆర్.మురళీధర్ రావు, రెడ్డి అప్పల నరసయ్య, వెంపడాపు సూర్యనారాయణ, ఆట్టాడ చిన్నమనాయుడు, అప్పలరాజు, లక్ష్మి నాయుడు, పతివాడ సీతారాం తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవగాహనతోనే క్యాన్సర్ నియంత్రణ



**బొబ్బిలి, ఫిబ్రవరి 04: మేజర్ న్యూస్ :** అవగాహన తో క్యాన్సర్ నియంత్రణ సాధ్యమని రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జె సి రాజు అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా స్థానిక 6వ వార్డు దేవాంగుల వీధిలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి, కార్యదర్శి శివకాంత్ ఆధ్వర్యంలో ,6వ వార్డ్ కౌన్సెల్లర్ గె శీ బలి శ్రీనివాస రావు సహకారంతో కాన్సర్ నివారణ అవగాహన ర్యాలీ మరియు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ కాన్సర్ నివారణ సాధ్యమే నని అన్నారు .అవగాహనతో ప్రాధమిక దశలో గుర్తించాలని, అందుకు ఏడాదికి ఒకసారైనా కాన్సర్ పరీక్షలుప్యాప్ స్మియర్ , రొమ్ము కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ధైర్యంతో క్యాన్సర్ ను జయించవచ్చని అన్నారు. క్రమబద్ధమైన జీవన శైలిని అలవరచుకోవాలన్నారు. ఎన్ అర్ ఐ హాస్పిటల్ సిఈ ఓ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఉచితంగాక్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాన్సర్ కు భయపడాల్సిన పని లేదని అనేక మందులు ,చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు డాక్టర్ సజ్జ అప్పల రాజు, కృష్ణ మోహన్, కృష్ణ వేణి, సావిత్రి, తిరుముల,లక్ష్మీ, ప్రసంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబీనాయనని కలిసిన గిరిజన గ్రామాల ప్రజలు
### సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బేబినాయన వినతి



**బొబ్బిలి, ఫిబ్రవరి 04: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలానికి చెందిన కేశవవలస, కొత్తవలస, కాముచలస గ్రామాల గిరిజనులు బుధవారం బొబ్బిలి కోటలో గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ని కలిసి తమ గ్రామాలకు సంబంధించిన పలు సమస్యలను గురించి వివరించారు.. ప్రధానంగా త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే గారు దృష్టికి తీసుకురావడం జరిగింది.

ఎమ్మెల్యే బేబీనాయన సానుకూలంగా స్పందించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా వారికి అన్ని మౌళిక సదుపాయాలను కల్పించేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ కునుకు కృష్ణమూర్తి, ఎంపీటీసీ ప్రతినిధి కునుకు శివ , కునుకు రమణ, తదితరులు పాల్గొన్నారు.

# పార్వతమ్మ జాతరొత్సానికి భక్తుల సందడి





**పూసపాటిరేగ, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** కుక్కర్ల పరిసర ప్రాంతాల ఆరాధ్య దైవం పార్వతమ్మ జాతరోత్సవం భక్తుల సందడితో కోలాహలంగా మారింది. తొలి రోజు అయిన బుధవారం నుంచి ప్రారంభమైన ఈ జాత్రోత్సవం కు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి కూడా అమ్మవారు ముక్కులను తీర్చుకునేందుకు కొప్పర్ల చేరుకున్నారు. అమ్మవారికి నూతన వస్త్రాలతో పాటు వివిధ పుష్పాలను బెంగుళూరు నుంచి తెప్పించిన వెంపడం కు చెందిన ఎల్లం నాయుడు సమకూర్చిన పుష్పాలను అమ్మవారి గుడి ప్రాంగణం చుట్టూ అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు తొలి రోజు నుంచే భక్తులు ముక్కులను తీర్చుకునేందుకు సన్నద్ధమయ్యారు. ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు గ్రామ పెద్దలు ఆర్థిక సహకారంతో విద్యుత్కాంతులతో అమ్మవారి ప్రాంగణమంతా దేదీప్యమానంగా వెలుగుల కాంతులతో అమ్మవారి పరిసర ప్రాంతాలు భక్త జనంతో పులకించిపోయాయి. అమ్మవారి జాతరోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను కూడా ఆలయ కమిటీ నిర్వాహకులు అందజేశారు. ఎటువంటి అవాంచి మీ సంఘటన జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఉపాధి క్షేత్ర సయాకులు సమ్మె నోటీసు పై వినతి పత్రం



**తెర్లాం, ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** ఈనెల 12 న జరగనున్న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి నున్న క్షేత్ర సహాకుల సమ్మె ను విజయ వంతం చేయాలని కోరుతూ స్థానిక క్షేత్ర సహాయకులు వినతి పత్రాన్ని ఎ.పి. ఓ.సుశీలకు బుధవారం అందించారు. సి. ఐ.టి.యు జిల్లా నాయుకులు ఎస్.గోపాలం అధ్వర్యంలో సమ్మె నోటీసు పై వినతి పత్రం ఇవ్వగా అనంతరం గోపాలం మాట్లాడుతూ దశా బ్దాల తరబడి పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు కనీస వేతనాలు అమలు చేయకపోవడం దురదృష్ట కరమన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె జయప్రదం అయ్యేవరకు పోరాటం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలు అన్నిటికీ ఎఫ్. ఎ.లతో వెట్టి చాకిరి చేయిస్తున్న వారికి కనీస వేతనం రూ.5, 700 మాత్రమే ఇస్తున్నారని 8 ఏళ్ళుగా వేతనాలు పెంచకపోవడం శోచనీయమన్నారు. ఎఫ్. ఎ.లు రాజకీయ కారణాలతోనే ప్ర భుత్వాలు మారి నప్పుడల్లా రాజకీయ కారణాలతో వేలాది మంది నీ తొలగించడం కూడా చేస్తున్న సంఘటనలు లేకపోలేదని అని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక సంస్కరణలు పేరుతో తీసుకొచ్చి న లేబర్ కోడ్స్ అమలు చేయడంపైనే జారీచేసిన ఉత్తర్వులు వారికి తీవ్ర నష్టం తీసుకొచ్చిందని ఆయన దుయ్య బట్టారు. ఉపాధి చట్టాన్ని మార్చి ఉపాధి పనిని నిర్వీర్యం చేయడానికి ఏప్రిల్ నుండి అమలు చేయాలనీ చూస్తోందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాల్సిన 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించుకోవడం హేయ మైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుతాలపై నెట్టేసి చేతులు దులుపు కోవాలని చూస్తోందని అందుకు నిరసనగా ఈ నెల 12 న జరుగు సమ్మె విజయ వంతం చేయాలని అన్ని వర్గాల సంఘాలకు పిలుపు నిచ్చారు. అలాగే ఎఫ్. ఏ.లకు కనీస వేతనం రూ.26 000 వేలు ప్రకటించాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు పెంచాలని రోజుకు 600 రూపాయలు కూలీ ఇవ్వాలని పలు డిమాండ్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎఫ్. ఎ.యూనియన్ నాయకులు ఎం. శంకర రావు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# గోల్జాం జడ్పీ హైస్కూల్‌కు సర్పంచ్ దంపతుల క్రీడా ప్రోత్సాహం

## ఆట వస్తువులు నిమిత్తం 30 వేల ఆర్థిక సహాయం



**లక్కవరపు కోట ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండలం గోల్జాం గ్రామంలో విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించే దిశగా ఆదర్శప్రాయమైన కార్యక్రమం నిర్వహించబడింది. గోల్జాం గ్రామ సర్పంచ్ తూర్పా టి. సంతోషి–వెంకట రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం గోల్జాం జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల క్రీడా అవసరాల నిమిత్తం తమ సొంత నిధులతో రూ.30,000 (ముప్పై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ నిధులను పాఠశాల విద్యార్థులకు అవసరమైన సాఫ్ట్ బాల్ క్రీడకు సంబందించిన స్లగ్గర్ (బ్యాట్) పాటు ఇతర క్రీడా ఆట వస్తువుల కొనుగోలుకు వినియోగించనున్నట్లు ఎచ్ ఏం తెలిపారు.

ఈ కార్యక్రమంలో కెంగం నర్సింగరావు తూర్పటి రామకృష్ణ సంతోషి దంపతులు తరుపున విరాళాన్ని పాఠశాలకి ఎచ్ ఏం కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి, ప్రతిభను వెలికితీయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంపై పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వారు చేస్తున్న ఈ సేవలు అభినంద నీయమని పలువురు కొనియాడారు.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.2.42 లక్షలు



**చీపురుపల్లి ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి హుండీలను జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు జి శ్యామ్ ప్రసాద్ సమక్షంలో దేవాలయం వద్ద తెరచి లెక్కించగా రూ.2,42,060 వచ్చినట్టు కార్యనిర్వహణాధికారి ఎస్ నానాజీ బాబు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 10 నుండి ఇప్పటి వరకు వరకు వచ్చిన ఆదాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఇప్పిలి పార్వతి, లెంక చిన్నారావు, సబ్బి ప్రియాంక, మేడూరి రామ్ కిరణ్, గురానా సత్యం, భక్తులు గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ బలోపేతానికి కృషి చెయ్యాలి



**చీపురుపల్లి ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** వైసీపీని గ్రామాల్లో మరింత బలోపేతం చెయ్యాలని ఆ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని దేవరపొదిలం గ్రామంలో మన కుటుంబం మన కార్యకర్త కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కమిటీల నియమికాన్ని జరిపి వారికి దిశ నిర్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామకమిటీలో నియామకం పొందే కార్యకర్తలే భవిష్యత్ నాయకులుగా ఎదగాలన్నారు. అధికారంలో లేక పోయినా వైస్సార్ పార్టీ కార్యకర్తలు ప్రజల కష్టసుఖాల్లో వారికి అండగా ఉండాలన్నారు. గ్రామాల్లో గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలు కమిటీలుతో పార్టీని బలోపేతం చెయ్యాలని కోరారు. ప్రతి కార్యకర్త రాబోయే రోజుల్లో సైనికుడిగా పని చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2029 నాటికి జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెల్లాన త్రినాథరావు, నియోజకవర్గం వైస్సార్ పార్టీ మేధావుల ఫోరమ్ అధ్యక్షులు ఎంవిఎస్ఎన్ రాజు, అధికారుల శ్రీనుబాబు, చింతాడ చందరావు, చింతాడ లక్ష్మన, పెద్ది గోవింద, జగ్గారావు, నీలంనాయుడు, వెంకీ, రాంకీ మహిళాలు పాల్గొన్నారు.

## కస్తూరి బా విద్యార్థులుతో ఎస్సై లోకేష్ కుమార్ ముఖా ముఖి



**మెరకముడిదాం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండల కస్తూరి బా పాఠశాల విద్యార్థులు తో బుధ రాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జై లోకేష్ కుమార్ ముఖాముఖి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులతో ఇంటరాక్ట్ అనగా ఒకరి భావాలు ఒకరి తో చెప్పుకోవడం కార్యక్రమాన్ని నిర్వహించారు. చట్టం గుడ్ టచ్ బాడ్ టచ్ అనగా చెడు స్పర్శ , మంచి స్పర్శ గురించి మరియు సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగినది. వీటితో పాటు వారి యొక్క సమస్యలు గురించి తెలుసుకోవడమైనది. అలాగే పాఠశాలలో గల భద్రత గురించి సీసీ కెమెరాలు నిఘా మొదలగు భద్రత విషయాలు గురించి ఎస్సై లోకేష్ కుమార్ తెలియజేశారు.

# అవగాహనతోనే క్యాన్సర్ నియంత్రణ



**బొబ్బిలి, ఫిబ్రవరి 04: మేజర్ న్యూస్ :** అవగాహనతో క్యాన్సర్ నియంత్రణ సాధ్యమని రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జెసి రాజు అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా స్థానిక 6వ వార్డు దేవాంగుల వీధిలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీహరి, కార్యదర్శి శివకాంత్ ఆధ్వర్యంలో 6వ వార్డ్ కౌన్సెలర్ గెంబలి శ్రీనివాస రావు సహకారంతో కాన్సర్ నివారణ అవగాహన ర్యాలీ మరియు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ కాన్సర్ నివారణ సాధ్యమే నని అన్నారు. అవగాహనతో ప్రాథమిక దశలో గుర్తించాలని, అందుకు ఏడాదికి ఒకసారైనా కాన్సర్ పరీక్షలు ప్యాప్ స్మియర్, రొమ్ము కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ధైర్యంతో క్యాన్సర్ ను జయించవచ్చని అన్నారు. క్రమబద్ధమైన జీవన శైలిని అలవరచుకోవాలన్నారు. ఎన్ఆర్ఐ హాస్పిటల్ సిఈఓ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఉచితంగాక్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కాన్సర్‌కు భయపడాల్సిన పని లేదని అనేక మందులు, చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు డాక్టర్ సజ్జ అప్పల రాజు, కృష్ణ మోహన్, కృష్ణ వేణి, సావిత్రి, తిరుములలక్ష్మీ, ప్రశంతి తదితరులు పాల్గొన్నారు.

# 8న జిల్లా అండర్ 9 చెస్ పోటీలు

**చీపురుపల్లి ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లా అండర్ 9 క్యాటగిరిలో ఓపెన్ చెస్ పోటీలు ఈనెల 8న నిర్వహిస్తున్నామని జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎ డి ఎన్ ఎస్ వి ప్రసాద్ బుధవారం విలేకరులకు తెలిపారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు స్థానిక ప్రైవేటు జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారి నుండి ఇద్దరు బాలికలను, ఇద్దరు బాలురలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరించారు. 2017 జనవరి 1 తేదీ తరువాత పుట్టిన వాళ్ళు మాత్రమే ఈ పోటీలకు అర్హులుగా గుర్తిస్తామన్నారు. పూర్తి వివరాలకు 9642546955 కు ఫోన్ కి సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవడంతోపాటు వివరాలను తెలుసుకోగలరని ఆయన తెలిపారు.

## గ్రామ కమిటీలు సభ్యులే పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలి



**గుర్ల,ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** గ్రామ కమిటీలు సభ్యుల పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని ఆ పార్టీ క్లస్టర్ ఇంఛార్జ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు,జమ్ము స్వామి నాయుడు అన్నారు.బుధవారం మండలంలోని తాత వారి కిట్టలి,పకీరు కిట్టలీ గ్రామంలో మన కుటుంబం మన కార్యకర్త కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కమిటీల నియమికాల్లో పాల్గొని దిశ నిర్దేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేకపోయినా వైస్సార్ పార్టీ కార్యకర్తలు ప్రజల కష్టసుఖాల్లో వారికి అండగా ఉండాలన్నారు. గ్రామాల్లో గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలు కమిటీలుతో పార్టీని బలోపేతం చెయ్యాలని కోరారు. ప్రతి కార్యకర్త రాబోయే రోజుల్లో సైనికుడిగా పని చేయాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుండే ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జ్ బూర్లే జోగినాయుడు తదితరు కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## గొల్జం గ్రామంలో అగ్ని ప్రమాదం



**లక్క వరపు కోట ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** మండలం లోని గొల్జం గ్రామం లో బుధవారం ఉదయం 10:00 గంటల సమయం లో జరిగిన అగ్ని ప్రమాదం లో చోడు అర్జునమ్మ వయసు 70 సంవత్సరాల కి చెందినపూరి ఇల్లు (గుడిసె) కాలిపోయింది ఈ ప్రమాదం లో. ఎవరికి ఎటువంటి గాయాలు గాని, ప్రాణ నష్టం గానీ జరిగి ఉండలేదు ఆని వి ఆర్ ఓ తెలిపారు ఆస్థి నష్టం 70 వేలు ఉంటుంది ఆని అధికారులు అంచనా వేశారు ఈ ప్రమాదం విషయం తెలుసు కున్న గ్రామ సర్పంచ్ తూర్పటి సంతోషమ్మ రామకృష్ణ దంపతుల బాధిత రాలుకి 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత రాలుకి అండగా వుంటాము ఆని భరోసా ఇచ్చారు.

## యూనిఫైడ్ సర్వేపై అలసత్వం వద్దు : డిడిఓ కిరణ్ కుమార్



**బొబ్బిలి, ఫిబ్రవరి 04: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ సర్వే వేగవంతం చేయాలని డిడిఓ ఎం. కిరణ్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు బొబ్బిలి మండలంలో జగన్నాధపురం, కోమటిపల్లి గ్రామంలో బుధవారం సచివాలయాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫైడ్ సర్వే మరియు అక్షరాంధ్ర గురించి తగు సూచనలు జారీ చేసి ఉన్నారు. త్వరితగతిన సర్వేలు పూర్తి చేయవలసిందిగా కోరి ఉన్నారు. బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామంలో వెల్త్ సెంటర్ తనిఖీ చేసిన డిడిఓ ఎం కిరణ్ కుమార్, వారి వెంట ఎంపీడీవో పి. రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు పాల్గొన్నారు.

# గోల్జాం జడ్పీ హైస్కూల్‌కు సర్పంచ్ దంపతుల క్రీడా ప్రోత్సాహం

### – ఆట వస్తువులు నిమిత్తం 30 వేల ఆర్థిక సహాయం

**లక్కవరపు కోట ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండలం గోల్జాం గ్రామంలో విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించే దిశగా ఆదర్శప్రాయమైన కార్యక్రమం నిర్వహించబడింది. గోల్జాం గ్రామ సర్పంచ్ తూర్పా టి. సంతోషి -- వెంకట రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం గోల్జాం జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల క్రీడా అవసరాల నిమిత్తం తమ సొంత నిధులతో రూ.30,000 (ముప్పై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ నిధులను పాఠశాల విద్యార్థులకు అవసరమైన సాఫ్ట్ బాల్ క్రీడకు సంబందించిన స్లగ్గర్ (బ్యాట్) పాటు ఇతర క్రీడా ఆట వస్తువుల కొనుగోలుకు వినియోగించనున్నట్లు ఎచ్ ఏం తెలిపారు. ఈ కార్యక్రమంలో కెంగం నర్సింగరావు తూర్పటి రామకృష్ణ సంతోషి దంపతులు తరుపున విరాళాన్ని పాఠశాలకి ఎచ్ ఏం కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి, ప్రతిభను వెలికితీయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు,



విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వారు చేస్తున్న ఈ సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు.

### కోటి చెరువు.. బైరి సాగరం చెరువుల పూర్తి విస్తీర్ణం గుర్తించి

# ఆక్రమణదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి: సిపిఐ



**బొబ్బిలి, ఫిబ్రవరి 04: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి కోటి చెరువు. బైరసాగరం చెరువు ల పూర్తి విస్తీర్ణం గుర్తించి. ఆక్రమణకు గురైన చెరువు గర్భంలో ఉన్నటువంటి భూమిని రక్షించి. భూ అక్రమ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఎం శ్రీను గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ గొల్లపల్లి రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 55 లో కోటి చెరువు విస్తీర్ణం 72 ఎకరాలు. మరో 8 ఎకరాలు మల్లంపేట రెవెన్యూ పరిధిలో ఉందని. అలాగే బైరసాగరం చెరువు సగానికి పైగా కబ్జాకు గురైందని. బఫర్ జోన్ లో ఉన్నటువంటి ఇల్లు నిర్మాణాలకు అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారని అన్నారు. అలాగే అమ్మి గారి కోనేరు గట్టుపై. అక్రమ పట్టాలతో ఇండ్లు కట్టడాలు జరిగాయని గతంలో ఉన్నటువంటి ఆర్డీవో గారే పత్రికా ముఖంగా ఎంక్వయిరీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఓంకార్ థియేటర్ ఎదురుగా ఉన్నటువంటి రామయ్య చెరువులో కొంతమంది వ్యక్తులు చెరువును కబ్జా చేసి ఆక్రమణలకు పాల్పడ్డారని అటువంటి నిర్మాణాలను వెంటనే కూల్చివేసి ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునకాల శ్రీనివాస్. కోట అప్పన్న. సిపిఐ మండల నాయకులు కాగాన సంజీవ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మరిడ మాంబ తీర్థం అలరించిన పిల్లల భరత నాట్యం






**లక్క వరపు కోట ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** మండలం లోని రాంగ రాయ పురం గ్రామం లో వెలసిన గ్రామ దేవత మరిడి మాంబ తీర్థం రెండవ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికీ పసుపు కుంకుమలు సమర్పించారు ఈ సందర్భంగా ఎడ్ల బండి పందాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థిని లు పాల్గొని చేసిన భారత నాట్యం చూపరులను కట్టి పడేసింది వివిధ గీతాలకు విద్యా ర్థినిలు రాగ తాళ యుక్తముగా చేసిన నృత్యం అబ్బుర పరచింది ఆలయం ధర్మ కర్త కరెడ్ల ఈశ్వర రావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఈ తీర్థం ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుంది ఎడ్ల బండి పందాలలో పాల్గొని గెలిచిన వారికి పలువురు ప్రముఖులు

## మాన వత్వం చాటుకున్న ఎల్.కోట పోలీసులు



**లక్క వరపు కోట ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** మండలం లోని ఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు అనారోగ్యం తో స్పృహ తప్పి పడి వుండగా ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ నవీన్ పడాల్ వెంటనే స్పందించి హెచ్‌సి పాపారావును పంపించగా అయన వృద్ధినికి సపర్యలు చేసి ఆహారం పెట్టి దగ్గర లోని ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స చేయించారు వృద్ధుడు మాట్లాడే పరిస్థితి లో లేక పోవడం తో ఇంకా వివరాలు తెలియదు ఆని ఎస్ఐ తెలిపారు. పోలీసుల స్పందించిన తీరు పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## టిడిపి బీసీ సెల్ అధ్యక్షులుగా మజ్జి మహేష్



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** గజపతినగరం నియోజకవర్గం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులుగా దత్తి రాజేరు మండలం గడసాం గ్రామానికి చెందిన మజ్జి మహేష్ నియమితులైనట్లు బుధవారం స్థానికవిలేకర్లుతో తెలిపారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు. నాపై ఉంచిన నమ్మకంతో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, పార్టీ అభివృద్ధికి, బీసీ సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

## క్యాన్సర్ వ్యాధిని తరిమి కొట్టేందుకు చర్యలు చేపట్టాలి

– బంధలుప్పి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీకటి శంకర రావు



**పార్వతీపురం, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** చాపకింద నీరులా రోజు రోజు పెరిగిపోతున్న క్యాన్సర్ కేసులను నిర్మూలించేందుకు తాగు చర్యలు చేపట్టాలని బంధలుప్పి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీకటి శంకరరావు అన్నారు. బుధవారం వెంకంపేట గ్రామం లో ప్రజలు తో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ గా దుమపానం చేయడం, మద్యం సేవించడం, గుట్కా, పాన్, ఖైని, తాంబాకు వంటి చెడు అలవాట్లు వలన, అసురక్షిత లైంగిక విధానాలు, బహుళ లైంగిక సంభోగం వలన ఎక్కువ గా ఈ వ్యాధిని లక్షణాలు కనిపిస్తూ ఉన్నాయన్నారు. మనం తినే ఆహారపదార్ధాలు కలుషితం అవ్వడం వలన క్యానర్ వ్యది వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధి ని దరి చేరకుండా ఉండాలంటే చెడు అలవాట్లు మానేయాలన్నారు. పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాల న్నారు. వ్యక్తిగత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేడి నీళ్ల త్రాగలన్నారు. సంపూర్ణ మైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రోజు వ్యాయామం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ఆసుపత్రి లో ఆరోగ్య పరీక్షలు చేయుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యం పిహెచ్ఈఒ శ్రీరాములు నాయుడు, రాధాకృష్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్ మణి పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

- డాక్టర్ తిరుమలప్రసాద్,డాక్టర్ కీర్తిల ఆధ్వర్యంలో ర్యాలీ
- గరుగుబిల్లి,రావివలస పిహెచ్‌సిల పరిధిలో ర్యాలీ
- క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించిన వైద్య సిబ్బంది



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా గరుగుబిల్లి,రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లోని ఆయా గ్రామాల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు గరుగు బిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్, రావివలస ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కీర్తిల ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహిస్తూ క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగా హన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్.ఎం.కె తిరుమలప్రసాద్ మాట్లా డుతూ క్యాన్సర్ వ్యాధికి కారణ మైన ధూమపానం, మద్యం సేవిం చడం, గుట్కా తదితర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.ఈవ్యాధి దరి చేరకుండా ఉండాలంటే చెడు అలవాట్లను మానేయాలన్నారు.పరిశు భ్రమైన ఆహారమును తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. సంపూర్ణమైన ఆహారమును తీసుకో వడంతో పాటు రోజు వ్యాయామం చేయాలన్నారు.రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కీర్తి మాట్లాడుతూ గ్రామ పరిధిలోని వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ముందస్తు చర్యగా క్యాన్సర్ వ్యాధి పై పరీక్షలు నిర్వహించడం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఎస్ ఎస్ ప్రకాష్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బూతులాడిన ఘనత వైసీపీ నాయకులకే దక్కింది

– సీతానగరం మండలం రామవరం గ్రామ సభలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





**సీతానగరం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :** చట్టసభల్లో మహిళా ప్రతినిధులను కూడా చూడకుండా బూతులాడిన నీచమైన ఘనత వైసీపీ నాయకులకే దక్కిందని పార్వతీపురం నియోజవర్గ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మండలంలోని రామవరం గ్రామంలో బుధవారం అర్హులైన రైతులకు ఆయన చేతుల మీదుగా పట్టాధార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే 25 శాతం వ్యాపార పెట్టుబడులను సాధించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తులో నిరుద్యోగాన్ని పూర్తిగా లేకుండా చేసి ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం లభించేలా ఎక్కువ పరిశ్రమలు రప్పించారన్నారు. ముఖ్యమంత్రి వారి తనయుడు లోకేష్ బాబు పోటాపోటీగా అన్ని జిల్లాల్లో పరిశ్రమల స్థాపనకు ఎక్కువ పెట్టుబడులు పెట్టించేందుకు అహర్నిశలు పాటుపడుతు న్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలోని మహిళలకు ఆర్ టీ సీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేశారన్నారు. ఈ విషయంలో ఆటో కార్మికులు నష్టపోతున్నారని తెలుసుకొని జాలితో వారికి ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సాయం అందించి వారి మనసుల్లో చెరగని న ముద్రలా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ఎంఎల్ ఎన్.ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వర్మ. మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్.అవినాష్, టిడిపి నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు, పెంట సత్యం నాయుడు. కొల్లి సురేష్. ప్రసాద్ (పెద్దబ్బాయి).భోగి శంకర్. తేలు శేఖర్. సబ్బాన శీను. పెదభోగిలి ఉప సర్పంచ్ కంకణపల్లి అరవింద్. స్వచ్ఛంద డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు. పైల నాగభూషణ్. భాస్కర్ రావు. బుడితి శ్రీను. సాల హరిబాబు తోపాటు తదితరులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ తిరుమలప్రసాద్‌కు ఘన సన్మానం

– ఏపిఎం అప్పలనాయుడు ఆధ్వర్యంలో సన్మానం – సన్మానించిన వివోఏలు విజయ, సుజాత, పావని





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ ను మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించా రు.మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వెలుగు వివోఏలు, వివో ఓబిలతో పాటు ఎం.ఎస్ ఓబిలకు ఎంసిఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ 3పై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై గ్రామాల్లో మరింత విస్తృతంగా ప్రచా రం చేసేందుకు మరియు అవగా హన కల్పించేందుకు, వ్యాధుల నివారణపై తీసుకోవలసిన జాగ్రత్త లపై వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ తెలియజేశారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ కు మండల వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పలనా యుడు ఆధ్వర్యంలో సిసిలు చందాన తిరుపతిరావు,బొంగు రామినాయుడు,వడిశాపు లక్ష్మణ రావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్,బడే త్రినాథరావుతో పాటు వివోఏలు పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, గొట్టాపు సుజాత, ఓలేటి పావని తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా వివోఏలు పిల్లి విజయ కైంకర్యం కిరణ్మయి,గొట్టాపు సుజాత ఓలేటి పావని తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసిన అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వివోఏ లు అల్లు ఉషారాణి, వావిలపల్లి స్వాతి, బొబ్బిలి జ్యోతి, ఇజ్జురోతు గౌరీ, గుంట కల్పన, గంట శ్రీదేవి,అల్లు యశోద, బలగ పద్మ, గంట జయ లక్ష్మి, బంటు రాజేశ్వరి,గులిపల్లి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# కోట సీతారాంపురంలో మట్టి నమూనాలు సేకరణ

జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకలు( డిపిఎం)యం. శ్రావణ్ కుమార్ నాయుడు

**సీతానగరం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :** నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్‌లో బాగంగా మండలం కోట సీతారాంపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి (ఎంఏఒ) అవినాష్ ఆధ్వర్యంలో రైతు అక్యాన తవిటి నాయుడుక్షేత్రంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 1196 మంది రైతుల యొక్క పొలాలలో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష చేయించడం జరుగుతుందన్నారుపొలంలో మట్టిని సేకరించి ల్యాబ్‌కి పంపించటం జరుగుతుందని దీనిని బట్టి పొలం యొక్క స్థితి గతులు తేలుకోవచ్చున్నారు. భూమిలో సేంద్రీయ కర్బన్ శాతం మోతాదు, పోషక లోపాలు ఏమైనా ఉన్నాయా అనేది ఈ భూసార పరీక్ష ద్వారా ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఈ విధంగా చేయడం వలన లోపాలను గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుందని పెట్టుబడులు తగ్గి దిగుబడును పెరగడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా భూమిలో సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయని, భూమి లో సేంద్రీయ కర్బన శాతం పెరిగి మంచి దిగుబడులు సాధించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం వల్ల ఉత్పత్తిదారులకు వినియోగదారులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయి న్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అందరు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగినది. ఈ కార్య క్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దూరు గ్రామ"ముస్తాబు"పై ప్రత్యేక చర్యలు

**బహిరంగ మలవిసర్జనపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**

**డిప్యూటీ ఎంపీడీవో గోపాలరావు,కార్యదర్శి బంటు అప్పారావులు**

**సర్పంచ్ మచ్చ నారాయణమ్మ,ఉప సర్పంచ్ తెర్లి**






గరుగుబిల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:మండల పరిధిలోని పెద్దూరు గ్రామపంచాయతీలో గ్రామ "ముస్తాబు"కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమమును విజయవంతం చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మత్స నారా యణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల సహకార ముతో తగు చర్యలు చేపడుతున్నా రు.ఇందులో భాగముగా బహిరంగ మలవిసర్జన,ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ఉండేలా గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాల రావు సూచనలు సలహాలు మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు పలుచోట్ల హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.అదే విధంగా నిబంధనను అతిక్రమించిన వారిపై 1000 రూపాయలు జరిమా నా విధించడం జరుగుతుందని హెచ్చరిక బోర్డులో పేర్కొన్నారు.

గ్రామ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు,వైద్య సిబ్బంది,అంగ న్వాడి సిబ్బంది కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ఎప్పటికప్పుడు పర్యటించి అవగా హన కల్పించడం జరుగుతోంది. గ్రామం ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం గ్రామ పంచా యతీ పరిధిలో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరి చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నా మని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావులు తెలిపారు.గ్రామ పంచాయతీలో చేపడుతున్న ముస్తాబు కార్యక్రమంలో భాగంగా కాలువల్లో తొలగిస్తున్న పూడికలు తొలగించడంతో పాటు బ్లేడ్ ట్రాక్టర్‌తో పరిసరాలు పరిశుభ్రం చేస్తున్నారు. గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొల గించిన అనంతరం దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగు తోందని పేర్కొన్నారు.పక్కా కాలువ ల్లో పూడికలు, తొలగింపు పనులతో పాటు గ్రామ పంచాయతీల శివార్ల లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధముగా గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో తొలగించిన పూడికలను గ్రామం శివారుకు ట్రాక్టర్‌తో తరలించడం జరుగుతోందని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, కార్యదర్శి బంటు అప్పారావు వెల్లడించారు.

# సేవలే గుర్తింపునిస్తాయి

**- పదోన్నతి పొందిన సిహెచ్ శ్రీనివాసరావుకు ఘన సన్మానం**

**- జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాలామాన్ సింగ్**



**పార్వతీపురం, ఫిబ్రవరి 4: మేజర్ న్యూస్ :** మనం చేసే సేవలే గుర్తింపునిస్తాయని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్ అన్నారు. బుధవారం కార్యాలయంలో సహాయ సమాచార అధికారి గా పని చేస్తూ, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ గా పదోన్నతి పొంది విశాఖపట్నం బదిలీపై వెళ్తున్న సిహెచ్. శ్రీనివాసరావును కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ కె.బాలమాన్ సింగ్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాగా ఏర్పడిన నాటి నుండి నిబద్ధతతో శ్రీనివాసరావు తమ సేవలు అందించారని పేర్కొన్నారు. పదోన్నతి, బదిలీ అనేవి పరిపాలనలో భాగం మాత్రమేనని అన్నారు. నిబద్ధతతో పనిచేసిన అధికారులకు పదోన్నతులు లభించడం గర్వకారణమని, కొత్త బాధ్యతల్లో అదే ఉత్సాహంతో అధికారులు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా పని చేయాలని ఆయన సూచించారు. ఆయన సిబ్బందితో ఎంతో కలుపుగోలుగా ఉండేవారని, పాత్రికేయ మిత్రులకు శ్రీనివాస్ అజాత శత్రువని కొనియాడారు. కష్టపడి పని చేసే వాళ్ళు ఎక్కడైనా రాణించగలరని తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావుకు శుభా కాంక్షలు తెలిపి దుశాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ యం.గజపతిరావు, డివిజన్ పిఆర్ఓ జి.వి. రవి కుమార్, సీనియర్ అసిస్టెంట్ వి.మాధవి, జూనియర్ అసిస్టెంట్ ఎన్. సుజాత, టైపిస్ట్ రాధారాణి సాహు, రికార్డ్ అసిస్టెంట్ ఏ. నాగేశ్వరావు, డ్రైవర్ పి.ప్రసాద్, కార్యాలయ సిబ్బంది మోహిని, నిర్మల,లక్ష్మణ్, గౌరీశ్వరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# వరి పంట సాగులో సస్య రక్షణ చర్యలు కీలకం : మండల అగ్రికల్చర్ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** వరి ఉభాలు చేపట్టే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచ నలు సలహాలు మేరకు వరి ఉభాలు చేపట్టాల్సి ఉందని మండల వ్యవసా య శాఖ అధికారి తుమ్మనపల్లి జోత్స్న అన్నారు.మండల పరిధి లోని సంతోషపురం గ్రామంలో రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో బుధ వారం పొలం పిలుస్తోంది కార్యక్ర మమును నిర్వహించారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులపై మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న రైతులకు అవగాహన కల్పించారు.అదే విధముగా వరి ఉబాలు చేపట్టే ముందు తీసుకోవ లసిన జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలను అంద జేశారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు మేరకు వరి పంటకు ఎరువులు వేయాల్సి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని స్ప్రే రూపంలో వరి పంటకు పిచికారి చేయాలని తెలి పారు.వరి పంటతో పాటు ఇతర పంటలకు తెగుళ్లు ఆశించిన యెడల రైతులు అశ్రద్ధ చేయకుండా రైతు సేవా కేంద్రాల అగ్రికల్చర్ అసిస్టెం ట్లలకు సమాచారం అందించాల న్నారు.ఈమేరకు అగ్రికల్చర్ అసిస్టెంట్లు పొలాలను పరిశీలించిన అనంతరం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత రబీ సీజన్ లో పండిస్తు న్న వరి పంటలకు ఆశించే తెగుళ్లను గుర్తించి సకాలంలో గుర్తించి సస్యర క్షణ చర్యలు చేపట్టని యెడల నష్టా లను చవి చూడాల్సి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారి తుమ్మన పల్లి జ్యోత్స్న వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంతోషపురం రైతు సేవా కేంద్రం అగ్రికల్చరల్ అసిస్టెంట్ గోవింద ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు ఆధ్వర్యంలో గ్రామ "ముస్తాబు"పై భారీ ర్యాలీ

**- ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ**

**- గ్రామ ముస్తాబు విజయ వంతశీకు చర్యలు..ఏపిఎం అప్పలనాయుడు**

**సిసిలు తిరుపతిరావు, రామినాయుడు, లక్ష్మణరావు, చంద్రమోహన్, మరియదాసు**




**గరుగుబిల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో గ్రామ"ముస్తాబు" కార్యక్రమంపై బుధవారం మహిళా సంఘాల సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు.గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ "ముస్తాబు" కార్యక్ర మంను నిర్వహించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండ ల కేంద్రంలో మండల కేంద్రంలో వెలుగు ఏపీఎం ఆధ్వర్యంలో ఆయా వీధులలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వ హించారు.ఈసందర్భంగా మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనా యుడు మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలో నిర్వహించిన ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. గ్రామాల్లో ముస్తాబు కార్యక్రమము ను విజయవంతం చేసేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు.గ్రామ ముస్తాబు కార్యక్ర మంలో భాగంగా గ్రామ పంచాయతీ ల్లో పరిసరాల పరిశుభ్రతపై అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి వ్యాధులు ప్రబల వని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరు పతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛ పాలకొండ' ప్రచారానికే పరిమితం కాకూడదు: సిపిఎం విజ్ఞప్తి




**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండను 'స్వచ్ఛ పాల కొండ'గా తీర్చిదిద్దే క్రమంలో కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితం కాకుండా, పట్టణం లోని మౌలిక సమస్యల పరిష్కా రానికి జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దావాల రమణారావు డిమాండ్ చేశారు. బుధవారం పాలకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా వీధుల్లో, కాలువల్లో పేరుకుపోయిన చెత్తను చూసి కలెక్టర్ గారు అసహనం వ్యక్తం చేయడం, నిబంధనలు పాటించని దుకాణదారులను మందలించడాన్ని ఆయన ప్రస్తావించారు. పాలకొండను అందమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా మార్చాలని కలెక్టర్ గారు పిలుపునివ్వడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే అది సాకారం కావాలంటే ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు.

**సిపిఎం డిమాండ్లు :** డంపింగ్ యార్డ్: పట్టణానికి తక్షణమే శాశ్వత డంపింగ్ యార్డ్ కోసం స్థలాన్ని కేటాయించాలి. డ్రైనేజీ వ్యవస్థ: పాలకొండ నగర పంచాయతీని యూనిట్‌గా తీసుకుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి. సిబ్బంది నియామకం: జనాభా ప్రాతిపదికన ఇంటింటి చెత్త సేకరణకు అవసరమైన అదనపు సిబ్బందిని నియమించాలి. పనిముట్ల సరఫరా: పాడైపోయిన ట్రాక్టర్లు, పుష్‌కార్టులు, డస్ట్ బిన్ల స్థానంలో తక్షణమే కొత్త పనిముట్లు సరఫరా చేయాలి.

**వేతన బకాయిలు:** గత రెండు నెలలుగా నిలిచిపోయిన మున్సిపల్ కార్మికుల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి.

**నిధుల విడుదల:** మున్సిపాలిటీకి రావాల్సిన సుమారు కోటి రూపాయల స్టాంప్ డ్యూటీ నిధులను తక్షణమే విడుదల చేసేలా కలెక్టర్ గారు చొరవ చూపాలి. జనాభాకు సరిపడా తాగునీరు కూడా సరఫరా చేయలేని పరిస్థితి నెలకొందని, ఇలాంటి మౌలిక సమస్యలను పరిష్కరించినప్పుడే నిజమైన 'స్వచ్ఛ పాలకొండ' సాధ్యమవుతుందని రమణారావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దూసి దుర్గారావు, కాద రాము, మాజీ వార్డ్ మెంబర్ ఎస్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో కోడూరు హైస్కూల్ విద్యార్థుల జయకేతనం..



**పోలాకి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం లోని కోడి రామ్మూర్తి స్టేడియం వేదిక గా జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వివిధ క్రీడలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కోడూరు విద్యార్థులు బంగారు,వెండి పతకాలు సాధించి జయకేతనం ఎగురవేసినట్లు ప్రధానోపాధ్యాయులు జి.శాంతి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు తమరాపు రాంబాబు ఆధ్వర్యంలో పాలిన దిలీప్ కుమార్ 100 మీ, 200 మీ పరుగు పందెం లో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్, డి.ఉమా మహేశ్వర రావు లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్, ట్రిపుల్ జంప్ లో కాంస్య పతాకం, బి.రోహిత్ 800 మీటర్ల పరుగు పందెం లో సిల్వర్ మెడల్, 4ఐ100 రిలే రేస్ పరుగు పందెంలో చైతన్య, జయరాజ్, ఉమా, దిలీప్ లు గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆమె తెలియజేశారు. జిల్లా స్థాయి లో అద్భుత క్రీడా ప్రతిభ చూపిన విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు టి.రాంబాబు ను ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, సీనియర్ ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, పాఠశాల సెక్రెటరీ మూల వేణుగోపాల రావు, ఉపాధ్యాయులు మోహిని, వెంకటరమణ, నారాయణరావు, శ్రీహరి రావు, శాంతి, హేమలత, జగన్, బాడాన రాజు, రాజేశ్వరరావు, రఫీ ,కళావతి, డోల వసంత రావు, తమరాపు రాంబాబు, సూర్య కుమారి, రమణమ్మ, గణేష్, ధర్మేంద్ర తదితరులు అభినందనలు తెలియజేశారు.

# మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల కృషి

**- రాష్ట్రంలోని అగ్రగామిగా అనకాపల్లి నియోజకవర్గాన్ని నిలపాలి**





**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా అనకాపల్లిని తీర్చిదిద్దడానికి మాజీమంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ ఎనలేని కృషి చేస్తున్నారు. జనసేన పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొణతాల కూటమి ప్రభుత్వం సిద్ధాంతాలకు కట్టుబడి కుటమిలో బిజెపి ,తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ,కార్యకర్తలను కలుపుకుంటూ పోయి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు ఎనలేని కృషి చేస్తున్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా అనకాపల్లి జిల్లా సంబరాల పేరుతో రెండు రోజులపాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా తన భుజాలకు ఎత్తుకుని జిల్లా కలెక్టర్ ,అధికారులు ,కూటమి నాయకుల సహకారంతో రెండు రోజుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి అత్యంత పేరు సంపాదించారు. అనకాపల్లి నియోజకవర్గంలోగల ప్రతి గ్రామంలో గ్రామదేవతల పండగలు, తీర్థాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సహాయ సహకారాలు తీసుకుంటూ కొణతాల గ్రామాలలో ఆనందదాయకంగా ప్రజలు పండగలు జరుపుకునే విధంగా తన సహాయ సహకారాలు అందిస్తున్నారు. అలాగే అనకాపల్లి పట్టణంలో ఇటీవల నిర్వహించిన వేల్పుల వీధి ,గవరపాలెం గౌరమ్మ సంబరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమాలను ఈ ఏడాది మరింత సుందరంగా కార్యక్రమాలు నిర్వహణ జరిగే విధంగా చూసి తెల్లవారుజాము రెండు గంటల వరకు కార్యక్రమాలు నిర్వహణ బాధ్యతలను తానే స్వయంగా పర్యవేక్షించారు. అనకాపల్లిలో ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పుష్ప ప్రదర్శన ,కార్నివాల్ ,సంగీత విభావరి వంటివి ప్రజలను,





ఆహుతలకు అలరించే విధంగా చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే కొణతాలను పలువురు అభినందిస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అనారోగ్యంతో బాధపడుతూ తమకు సహాయం చేయాలని వచ్చిన వారిని ఆదరించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నగదును అందించి వారి ఆరోగ్యం బాగుపడే విధంగా కొణతాల చేసిన కృషిని ఇప్పటికే అనేకమంది తన కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అనకాపల్లి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సంగీత విభావరిలో సునీత, రామ్ మిరియాల నిర్వహించిన కార్యక్రమాలను రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులు, ప్రజలకు చిరకాలం గుర్తుండిపోయే విధంగా కొణతాల చేయగలిగారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పెద్దదిక్కుగా ప్రభుత్వానికి కొణతాల వ్యవహరిస్తు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నారు.రాష్ట్ర కూటమి నాయకుల సూచనలు సలహాలు పాటిస్తూ సీనియర్ నాయకుడు గా ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన ముద్రను వేసుకున్నారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఎమ్మెల్యే కొణతాల చేస్తున్న కృషితో నియోజకవర్గం ప్రజలు ఆనందంతో ఉన్నారు.

## నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన



**రణస్థలం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా రణస్థలం మండలంలోని సిహెచ్ రాజాం గ్రామంలో నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ ఎటువంటి క్యాన్సర్ నివారణకై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఎటువంటి నియమాలు పాటించాలి. ఆహారపు అలవాట్లు చెడు లక్షణాలకు మరియు చెడు వ్యాసనాలు దూరంగా ఉండాలని జీవన శైలిలొ మర్పులు చేసుకుంటు క్యాన్సర్ వ్యాధితో నివరించాలి అని నైస్ ఫౌండేషన్ టీమ్ వాళ్ళు వివరించరు ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు కో ఆర్డినేటర్ దీ. రవితేజ గారు ఫీల్డ్స్ ఆర్డినేటర్స్ పి. కిరణ్, మోహన్ రావు పాల్గున్నారు.

## గర్ల్స్ గ్రిగ్స్ గేమ్స్‌లో సత్తా చాటిన పీఎం పాఠశాల



**నరసన్నపేట, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియం లో నిర్వహించినజిల్లా స్థాయి గర్ల్స్ గ్రిగ్స్ మీట్ పి ఎం శ్రీ నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వాలీబాల్ బాల్ గేమ్ లో ప్రథమ స్థానం బాడ్మింటన్ లో ద్వితీయ స్థానం జావలిన్ డిస్కస్‌త్రోలో తృతీయ స్థానం సాధించారు. జిల్లా గేమ్స్ ఛాంపియన్ షిప్ ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్-2026 కూడా దక్కించుకున్నారు. విద్యార్థులను బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం

## ఉద్యోగుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించండి

**- ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం..**



**నరసన్నపేట, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని మబగాం క్యాంప్ కార్యాలయంలో బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమవుతున్న శాసనసభ సమావేశాల్లో ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, ఉద్యోగుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రతినిధిగా శాసనసభలో ప్రస్తావించాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉద్యోగులకు చెల్లించవలసిన ఆర్థిక ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని, నూతన వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు మధ్యంతర భృతిని మంజూరు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగుల దీర్ఘకాల డిమాండ్స్ పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందించారు. ఉద్యోగుల సమస్యలను రానున్న రాష్ట్ర శాసనసభ సమావేశాలలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, ఉద్యోగుల వాణి ని శాసనసభలో వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ సోమేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు, ఎం సంతోష్ కుమార్, కార్యదర్శి, కె నరసింహ మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, పి. రవి, అసోసియేట్ ప్రెసిడెంట్, ఇతర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెర్లోపాలెం పైపులైనుకు భూమి పూజ



**మునగపాక, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలో చెర్లోపాలెం గ్రామ పంచాయతీ లో ఎంపీటీసీ గ్రాంట్ సుమారు నాలుగు లక్షల రూపాయలు తో పైప్ లైన్ వర్క్ ను వైస్ ఎంపీపీ బోజలక్ష్మి వెంకట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ భోజ వెంకట శ్రీనివాసరావు, బుధవారం భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు, గ్రామ అభివృద్ధి విషయంలో పార్టీలకతీతంగా కలిసి పనిచేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ కాయల ప్రకాశరావు, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు కాయల శ్రీనివాసరావు, జనసేన అధ్యక్షులు దవులూరు నాగేశ్వరరావు, బొమ్మి విజయ్ కుమార్, అప్పికొండ ప్రసాదు, గానుగుల కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో టీడీపీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

**- తరలివెళ్లిన పార్టీ శ్రేణులు**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో బుధవారం జరిగిన టీడీపీ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి దేవరాపల్లి మండలం నుంచి టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశీనాయుడు, మరో 40 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, సోమిరెడ్డి గోవింద, అవుగడ్డ కోటిపల్లి నాయుడు, చల్లా తాతయ్యలు, సబ్బవరపు మాలిబాబులు నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

## అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ రోడ్డు మరమ్మత్తులు

**: ప్రజల ఇబ్బంది లేకుండా పలు సైడ్ రోడ్లు ఓపెన్**

**: ఎస్ ఐ సుధాకర్ తెలిపారు**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ రోడ్డు - పాడైపోవడంతో మరమ్మత్తులకు భాగంగా మంగళవారం రాత్రి కాంక్రీట్ గుంటలు కప్పడం, చిన్న చిన్న పనులు చేయడం జరిగింది. దీంతో జంక్షన్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు రెండు వైపులా ఆంక్షించబడింది. ప్రజలు, స్కూల్ పిల్లలు ఇబ్బంది పడకుండా: 4 రోడ్ 1 జంక్షన్ నుంచి పూడిమడక రోడ్డు ఓపెన్ చేశారు. జంగులూరి జంక్షన్ నుంచి దుప్పుతీరు ఆర్చ్, చెరువుగట్టు మీదుగా మాటూరు- ఎలమంచిలి రోడ్డు కనెక్షన్ ఇచ్చారు. రీజ జడ్ నుంచి మడుతురు మీదుగా రోడ్డు సౌకర్యం కల్పించారు. అనకాపల్లి వెళ్లాలనుకునే వాహనాలకు మడుతూరు. సెంటర్ నుంచి కొండకర్ల-హరిపాలెం మార్గం: రాజ్జు నుంచి రాజ జెడ్ కాలనీ మీదుగా వెంకటాపురం మార్గం: అభిరాం హోటల్ నుంచి రోడ్డు సౌకర్యం అందుబాటులో ఉన్నాయి. కాబట్టి, ప్రజలంతా ఈ అల్టర్నేట్ రహదారులను గమనించి, ఇబ్బందులు, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా సహకరించాలని కోరుతున్నాము. అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై సుధాకర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు

**- ఫిబ్రవరి 12 తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో పాల్గొంటామని**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** సమ్మె నోటీస్ వివోఏలు నాయకులు ఏపిఎం ఎస్ శ్రీనివాసరావు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వివో ఏలు సంఘ నాయకులు అధ్యక్షులు కార్యదర్శులు పి లావణ్య, ఆర్ దేవి మాట్లాడుతూ రాష్ట్రంలో వివో ఏలు పొదుపు సంఘాల మహిళలకు సేవలందిస్తున్నాం మాకు నష్టదాయకమైన లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి రెండు సంవత్సరాలు స్త్రీ నిధి ఇన్సం టీవ్స్ బకాయిలు చెల్లించాలి, అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపుల, ఆపాలి మొబైల్స్ సిమ్ కార్డ్స్ ఇవ్వాలి రీఛార్జ్ చేయించాలి, మహిళా మార్ట్ లో పొదుపు మహిళలు పెట్టిన పెట్టుబడులు తిరిగి సభ్యులకు చెల్లించాలి, స్వావలంబనఅమౌంట్ పొదుపు మహిళకు తిరిగి చెల్లించాలి ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మి, పి లక్ష్మి, నాగలక్ష్మి వెంకటలక్ష్మి, శేషు తదితరులు పాల్గొన్నారు.

## కొండకర్ల 11కేవి ఎంజేపురం, ఫీడర్లో రోడ్డు పనులు కారణంగా

**: 5 వ తేదీన ఐదు గ్రామాలకు విద్యుత్ అంతరాయం**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలో 11 కేవి ఎం జె పురం, ఫీడర్లో రోడ్డు పనుల కారణంగా 5 వ తేదీన ఐదు గ్రామాలకు, విద్యుత్ అంతరాయం జరుగనుంది. ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు దీనీ ప్రభావిత గ్రామాలు ఎర్రవరం, ఉప్పు వరం, మల్లవరం, నరేంద్రపురం, ఎం జె పురం,అధికారుల సూచనలురోడ్డు విస్తరణ పనుల కోసం విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నారు. స్థానికులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జూణజూ హెల్ప్ లైన్ 1912కు సంప్రదించవచ్చు.

## ఎలమంచిలి సమస్యలపై వినతి

**– సీఎం చంద్రబాబును కలిసిన మాజీ ఎంపీ పప్పల, పీలా సందీప్**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆయన నివాసంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, యువ నాయకుడు పీలా సందీప్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజక వర్గంలో నెలకొన్న పలు కీలక సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి. రహదారుల విస్తరణ. తాగునీటి సమస్య పరిష్కారం, సాగునీటి వనరుల మెరుగుదల, పరిశ్రమల స్థాపన వంటి అంశాలపై మాజీ ఎంపీ పప్పల చలపతిరావు వివరించారు. అలాగే సెజ్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని జన సేన నాయకుడు పీలా సందీప్ ముఖ్యమంత్రిని కోరారు. యువతకు ఉపాధి కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, పరిశ్రమల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని, మాట్లాడినట్లు వారు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వ సహకారంతో ఎలమంచిలి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు స్పష్టం చేశారు.

## బడ్జెట్లో అంగన్వాడీలకు బడ్జెట్ పెంచాలి సిఐటియు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** 2026 27 సంవత్సరం గాను కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు తగ్గ ప్రాధాన్యత ఇవ్వలేదని నర్సీపట్నం ఐసిడిఎస్ ఆఫీసు వద్ద అంగన్వాడీలు నిరసన తెలియజేశారు అనంతరం సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ అంగన్వాడీలకు బడ్జెట్ పెంచకపోవడం అన్యాయమని అన్నారు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు అంగన్వాడీలకి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్స్ మహాలక్ష్మి సామ్రాజ్యం రమణమ్మ కృష్ణవేణి లక్ష్మి పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే వేగవంతం కావాలి

**- అక్షరాంధ్ర లక్ష్యాలను సాధించాలి - వీడియో కాన్ఫరెన్స్ లో స్పష్టం చేసిన జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** వచ్చే రెండు రోజుల్లో ఫామిలీ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ కుటుంబ సర్వే, అక్షర ఆంధ్ర, ఈ.పి.టి.ఎస్ అప్లోడ్ తదితర కార్యక్రమాల పై వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మండల వారీగా ఎంపీడీఓల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ గృహ సర్వే గడువు లోపలే శత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 72 శాతం పూర్తయిందని, దీనిని ప్రాధాన్యతా కార్యక్రమంగా భావించి పూర్తి చేయాలన్నారు.అక్షరాంధ్ర కార్యక్రమం క్రింద జిల్లాలో 89944 మంది నిరక్షరాస్యులను గుర్తించామని, వారందరినీ వాలంటీర్ల తో మ్యాప్ చేసి అక్షరాస్యులుగా దిద్దే కార్యక్రమం వెంటనే జరగాలని, మార్చి నెలలో నిర్వహించే ప్రత్యేక పరీక్షకు సిద్ధం చేయాలని తెలిపారు. ఇప్పటికే వారికి అవసరమగు పుస్తకాలు, పెన్సిళ్లు తదితర సామగ్రి వచ్చిందని, అక్షరాస్యత కార్యక్రమాలు వేగంగా జరిగెలా చూడాలని డి.ఆర్.డి. డ్వామా, మరియు ఎస్ జి ఎస్ డబ్ల్యూ శాఖల జిల్లా అధికారులకు ఆదేశించారు. జిల్లాలో వాలంటీర్ల రిజిస్ట్రేషన్ శతశాతం జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ.పి.టి.ఎస్ వెబ్సైట్ నందు కార్యాలయాల నుండి జారీ చేసిన, కార్యాలయాలకు అందిన డాక్యుమెంట్లను ప్రతి కార్యాలయం నుండి ప్రతి రోజూ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి నెలలో కనీసం 3 నుండి 5 ఉద్యోగి సామర్థ్యం పెంచే కోర్స్ లను ఐ గాట్ కర్మ యోగి పోర్టల్ నందు శిక్షణ పొందవలసినదిగా ఉద్యోగుల ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్డి ఎ, డ్వామా పథక సంచాలకులు శచి దేవి, పూర్ణిమ దేవి, ఎస్ జి ఎస్ డబ్ల్యూ సమన్వయ అధికారి ఎస్ మంజుల వాణి, వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓ లు, నర్సీపట్నం, యలమంచిలి, అనకాపల్లి మున్సిపాల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



అరకులోయ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్: అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన లిట్టిగుడ గ్రామంలో గిరిజన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆ గ్రామంలోని అర్హులైన 36 మంది గిరిజన రైతులకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణి శ్రీ పూజ,పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు పట్టాదారు పాసు పుస్తకాలను స్వయంగా అందజేశారు. ఎటువంటి తప్పులు తడకలు లేని రాజముద్రతో అధికారికంగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు.లిట్టిగుడ గ్రామంలో భూముల రీ-సర్వే ప్రక్రియను రెవిన్యూ సిబ్బంది విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియను చేపట్టారు. సాంకేతిక ధ్రువీకరణ (ఈకేవైసీ)పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం అనంతరం లబ్ధిదారులైన గిరిజన రైతులకు వెంటనే ఈకేవైసీ ప్రక్రియను నిర్వహించారు.తద్వారా యాజమాన్య హక్కులను డిజిటల్ పద్ధతిలో ధ్రువీకరించిన అధికారులు రైతులకు పూర్తి భరోసా కల్పించారు.రీ-సర్వే వల్ల భూ వివాదాలకు ముగింపు పడటమే కాకుండా, పారదర్శకమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పారదర్శక పద్ధతిలో ఎక్కడా పొరపాట్లు లేని రికార్డులను అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాస్ పుస్తకాల ముద్రణకు ముందే తహశీల్దార్ ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి నేరుగా అధికారులు గ్రామస్తుల వద్దకు వెళ్లి పాస్ పుస్తకాల్లోని తప్పు ఒప్పులను అడిగి తెలుసుకున్నారు.రికార్డులన్నీ సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే పాస్ పుస్తకాల ముద్రణకు పంపించడం జరిగిందని అధికారులు తెలిపారు. డేటాలో ఎటువంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు, అందరి వివరాలు సేకరించి ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతే పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రక్రియ ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో తప్పులు లేని పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కుమారస్వామి, భూ రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గోవింద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పట్నాసి. శంకరరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ బొరిబొరి. లక్ష్మి, తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, ఎంపీటీసీలు, రెవెన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్టిగుడ అంగన్వాడీ తనిఖీ



అరకులోయ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్: మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన లిట్టిగుడ గ్రామ అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్ ను అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణిశ్రీ పూజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లిట్టిగుడ గ్రామంలోని గిరిజన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం ఆమె అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్ పనితీరుపై వాకాబు చేశారు.అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్ పరిధిలో గల బాలింతలు,గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం గురించి ఆమె క్షుణంగా అడిగి తెలుసుకున్నారు.పిల్లల బరువు,ఆటపాటలపై పూర్తి వివరాలు తెలుసుకున్న ఆమె చిన్నారులతో కాసేపు సరదాగా గడిపారు.లిట్టిగుడ అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్లో ప్రస్తుతం పని చేస్తున్న కార్యకర్తకు సహాయకురాలిగా మరొక కొత్త టీచర్ ను నియమించాలని సంబంధిత అధికారులను అల్లూరి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణిశ్రీ పూజ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో అక్రమాలకు తావుండకూడదు

: ఆర్డీవో లోకేశ్వరరావు



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్: మండలంలోని అరకు సంత బయలులో రేషన్ డిపోలో నిత్యావసర సరుకుల పంపిణీ తీరును ఆర్డీఓ ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, తహసీల్దార్ త్రివేణితో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న నిత్యావసరాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని వారు స్వయంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా డిపోలోని స్టాక్ రిజిస్టర్లను అధికారుల బృందం తనిఖీ చేసింది. నిల్వ ఉన్న బియ్యం నాణ్యతను పరిశీలించి, లబ్ధిదారులకు అందిస్తున్న తూకంపై ఆరా తీశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ, కార్డుదారులకు కేటాయించిన సరుకులను ఎటువంటి కోత విధించకుండా పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. సరుకుల కోసం వచ్చిన ప్రజలతో అధికారులు నేరుగా మాట్లాడారు. ఈ-కేవైసీ ప్రక్రియ, వేలిముద్రల సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సరుకులు అందేలా చూడాలని తహసీల్దార్ త్రివేణికి సూచించారు. నిర్ణీత సమయం ప్రకారం డిపోలను తెరిచి ఉంచాలి, డిపోల వద్ద స్టాక్ వివరాలు, ధరల పట్టికను పర్యాటక బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. పంపిణీలో అవకతవకలకు పాల్పడినా లేదా సరుకులను పక్కదారి పట్టించినా డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమితోనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న స్టీల్ ప్లాంట్..

- టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి..



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంతోనే విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హాయంలో తీవ్ర నష్టాలతో మూసివేత అంచులకు చేరిన విశాఖ స్టీల్ ప్లాంట్ కూటమి ప్రభుత్వం రాకతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రస్తుతం లాభాల బాట పట్టిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఏడదిన్నర కాలంలోనే అనూహ్య ప్రగతి సాధించి రికార్డులు సృష్టిస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను విజయపథంలో నడిపించేందుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని చెప్పారు.

## సైబర్ క్రైమ్, జీరో అకౌంట్ పై కళా జాతర ద్వారా అవగాహన..



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్: ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా మండలంలోని కురిడి పంచాయితీ కేంద్రంలో స్థానిక యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, జీరో అకౌంట్ పై కళాజాత ద్వారా బుధవారంఅవగాహన పరిచారు. ఈ సందర్భంగా కళాజాత నాటిక, పాటలు, రూపంలో సైబర్ క్రైమ్ వల్ల అనేకమంది ఎలా మోసపోయి నష్టపోతున్నారో వాటి అంశాలపై నాటిక ద్వారా గిరిజనులకు అవగాహన పరిచారు. అలాగే జీరో అకౌంట్ వల్ల ఉపయోగాలపై కూడా నాటిక ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిబ్బంది, కళాజాత బృందం శేఖర్, మోహన్ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిస అవ్వద్దు

-ఆరోగ్యాన్ని చిత్తు చేసుకోవద్దు.. : అరకు సీఐ హిమగిరి



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని అరకు సీఐ హిమగిరి అన్నారు. మండల కేంద్రంలోని ఏకలవ్య కళాశాల, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు గంజాయి పరివర్తన కార్యక్రమంలో భాగంగా మహిళలపై జరిగే అత్యాచారాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై వారి వారి ఆరోగ్యాన్ని చిత్తు చేసుకుంటున్నారని చెప్పారు. అనేక మంది యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసై వారి బంగారు భవిష్యత్తుతో పాటు వారి వారి కుటుంబాన్ని కూడా దూరంగా ఉండి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. గంజాయి పండించడంతోపాటు సేవించడం కూడా నేరమని, గంజాయి రవాణా చేయడం కూడా చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై కఠినమైన చర్యలతో పాటు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్క యువత చెడు మార్గాలు వదిలేసి సన్మార్గంలో నడిచి వారు బంగారు భవిష్యత్తును వారి ఎంచుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లితండ్రుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు విద్యపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. నేటి సమాజంలో మహిళలపై జరిగే అత్యాచారాలు, సైబర్ నేరాల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా



ఆమదాలవలస, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్: ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధారిత వ్యాపార అభివృద్ధిపై కిసాన్ మేళ నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేళాలో వ్యవసాయ ప్రదర్శన, రైతు సదస్సు, క్షేత్ర సందర్శన వంటి విస్తరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, అభ్యుదయ రైతులు, మహిళా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## 12న సమ్మె జయప్రదం చేయండి



**దేవరాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, హెచ్ ఆర్ పాలసీ, స్త్రీ నిధి ఇన్సెంటీవ్స్ బకాయిల చెల్లింపు, సెల్ఫోన్స్, గ్రూస్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల12 న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని మండల వివోఏలు సంఘం తెలిపింది. ఈ మేరకు ఎపిఎం ఎస్. ప్రభాకరరావుకు బుధవారం సమ్మె నోటీసు ఇచ్చారు. అనంతరం విఒఎలు సంఘం నాయకులు జి.రాము, కె. సూరిబాబు, కె. సృజనతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న మట్లాడారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విఓఏలు పొదుపు సంఘాల మహిళలకు సేవలు అందిస్తున్నారని, కనీస వేతనం కోసం, ఉద్యోగ భద్రత కోసం, గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం, స్త్రీనిధి ఇన్సెంటీవ్స్ బకాయిలు చెల్లింపు సెల్ఫోన్స్ ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకై కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న లేబర్ కోడ్స్ రద్దు కోసం కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఈ సమ్మె జరుగుతుందన్నారు.

## అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా విభాగంలో కీలక నియామకం జరిగింది

### : పల్లి రాంబాబు నియామకం



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం, ఉప్పువరం గ్రామం ఏలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పల్లి రాజబాబు తండ్రి కొండబ్బాయి) ని అనకాపల్లి జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్‌గా నియమిస్తున్నట్లు పార్టీ ప్రకటించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా జిల్లా నాయకత్వం మాట్లాడుతూ, రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ, కేంద్ర ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో శ్రీ పల్లి రాజబాబు గారి సేవలు మరింత ప్రభావవంతంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేసింది. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో, రైతాంగ హక్కుల కోసం నిరంతరం పనిచేస్తూ కిసాన్ మోర్చాను జిల్లాలో మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ పల్లి రాజబాబు గారు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టానానికి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలను ప్రతి రైతుకు చేరవేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నియామకం ద్వారా అనకాపల్లి జిల్లాలో కిసాన్ మోర్చా కార్యకలాపాలకు మరింత బలం చేకూరుతుందని పార్టీ నాయకులు తెలిపారు.

## ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవోగా ఎం సోమరాజుకి ఉత్తమ ప్రతిభ అవార్డు



**మునగపాక, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక డిప్యూటీ ఎంపీడీవో ఎం సోమరాజు కి పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి మైలవరపు కృష్ణ తేజ గారి చేతుల మీదగా త ఉత్తమ సేవలు అందించినందుకు గాను 2025 సంవత్సరం లో ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో గా ఎంపిక చేసి బుధవారం అనకాపల్లి లో జరిగిన సమావేశంలో సర్టిఫికెట్ అవార్డు ప్రధాన చేయడం జరిగింది. ఇందుకుగాను మునగపాక మండలంలో ఉన్న గ్రామాల కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సహచర అధికారులు అభినందనలు తెలియజేశారు.

## మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్నటువంటి అక్రమాలు

### – ప్రచురించిన ఎస్ఎఫ్ఐ నాయకులు కిడ్నాప్ చేయడంపై ఎస్ఎఫ్ఐ అచ్చుతాపురంలో నిరాశన




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం ప్రాంతంలో తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ లో జరుగుతున్న వంటి అక్రమాలను ప్రశ్నించిన వంటి ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేయడం పై నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యల కోసం విద్యార్థుల కోసం పోరాడే సంఘం తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీలో అనేక అక్రమాలు అవినీతి పాలన జరుగుతున్నాయని ఉన్నత విద్యా మండలి హైకోర్టు కూడా చెప్పడం జరిగింది అయితే తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీలో ఎటువంటి మార్పు లేదు విద్యార్థులు దగ్గర్నుండి అధిక ఫీజులు వసూలు చేయడం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతా ఉంది ఈ విషయంపై ఎస్ఎఫ్ఐ నాయకులు శాంతియుతంగా తిరుపతి కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా చేసేందుకు సిద్ధమయ్యారు ఈ విషయం తెలుసుకున్న వంటి మోహన్ బాబు అనుచరులు జిల్లా అధ్యక్షులు వినోద్ అక్బర్ ను అతి కిరాతంగ దుర్మార్గంగా వారిని కిడ్నాప్ చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు మోహన్ బాబు యూనివర్సిటీ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఎస్ఎఫ్ఐ గా రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము సూటిగా ఒకటి అడుగుతా ఉన్నాం ప్రశ్నిస్తున్న వంటి విద్యార్థి సంఘాల నాయకులను కిడ్నాప్లు చేయడం లేదంటే అత్యల చేయడం సరైనదేనా అని మేము అడుగుతా ఉన్నాం ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఏవైతే విద్యార్థుల దగ్గర నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేశారో 27 కోట్లు తిరిగి ఆ ఆ విద్యార్థులకు అందించాలి అలాగే మోహన్ బాబు అతని అనుచరులపై కేసులు నమోదు చేయాలి వారిని అరెస్ట్ చేయాలి కిడ్నాప్ చేసిన వంటి వారిని కఠినంగా శిక్షించాలి అదేవిధంగా తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఈ చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ పై తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాలను మరియు ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తా ఉన్నాం అదేవిధంగా చలో యూనివర్సిటీ పిలుపు కూడా ఇచ్చేందుకు మేము సిద్ధమవుతామని చెప్పడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసన్న సాయి లత మధురిమ సుగుమా హాసిని రేవతి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తా

### : జనసేన ఇన్ఛార్జ్ వీరసూర్యచంద్రలి



**నర్సీపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** జనవాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీరసూర్యచంద్ర హామీ ఇచ్చారు. నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనవాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులు అందజేశారు. మండలంలోని పిఎన్‌డి. పాలెం పంచాయతీలోని షెడ్యూల్ ఏరియాలో గిరిజనులు సాగు చేస్తున్న భూములను మైదాన ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు తనఖా పేరుతో స్వాధీనం చేసుకొని, అనంతరం రీసర్వేలో అన్యాయంగా ఆన్ లైన్ న్ చేసినట్లు గిరిజనులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సూర్యచంద్ర ఆర్డీవోతో మాట్లాడి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మాధవనగరం, ఊటమళ్ల ప్రాంతాలకు చెందిన పలువురు రైతులు పాసు పుస్తకాల సమస్యలపై వినతులు సమర్పించారు. ఈ జనవాణి కార్యక్రమంలో మొత్తం 14 ఫిర్యాదులు అందాయని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు జంపా రమణ, నాయకులు లింగాలు, మాకిరెడ్డి వెంకటరమణ, ఎం. ప్రసాద్, రాజాన సత్యనారాయణ, గుడివాడ కృష్ణ, ఒర్రె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 6న అచ్యుతాపురంలో జిల్లాస్థాయి మినీ సబ్ జూనియర్ రగ్బీ జట్ల ఎంపిక



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మినీ సబ్ జూనియర్ బాలబాలికల రగ్బీ జట్ల ఎంపికలు అచ్యుతాపురం మండలం భోగపురం క్రీడా మైదానంలో ఈ నెల 6న జరగనున్నాయి. రగ్బీ జిల్లా గౌరవ అధ్యక్షులు కూండ్రపు వెంకినాయుడు, అధ్యక్షులు డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ పోటీలకు 2013 నుంచి 2015 మధ్యలో జన్మించిన క్రీడాకారులు అర్హులని, ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్లో అనకాపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహింపజేస్తామని ఉపాధ్యక్షులు రెడ్డి చిరంజీవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ధర్మిరెడ్డి వెంకట్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు 3 పాస్పోర్ట్ ఫోటోలు, ఆధార్ జిరాక్స్ కాపీలు జనన ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు. వివరాలకు 8886141984 ఈ ఫోన్ నెంబర్ను సంప్రదించాలని కోరారు.

## డ్రగ్స్ నిర్మూలనకు యువత సహకరించాలి

### – డీఎస్పీ విష్ణు స్వరూప్



**మునగపాక, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలో గణపర్తి స్కూల్ లో, పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ విష్ణు స్వరూప్ మాట్లాడుతూ డ్రగ్స్ వలన యువత జీవితాలు నాశనము అవుతున్నాయి అని, అందువల్ల అందరూ డ్రగ్స్ నిర్మూలించడానికి అందరూ సహకరించాలని కోరారు అదేవిధంగా మీకు తెలిసిన ప్రాంతాల్లో అదే విధంగా మీకు తెలిసిన వారిలో ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడినట్టు అయితే వారి యొక్క సమాచారాన్ని టీచర్స్ ద్వారా గాని లేదా గ్రామ పెద్దల ద్వారా గాని పోలీసువారికి తెలియజేయమని కోరారు. ఈ కార్యక్రమంలో మునగపాక ఎస్సై పి ప్రసాద్ రావు మరియు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్లు ఇప్పించి... ఉపాధి కల్పించండి

### - ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కి విజ్ఞప్తి చేసిన మహిళలు




**రణస్థలం, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలానికి చెందిన పలువురు మహిళలు బుధవారం క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుని కలిశారు. ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ ట్రైనింగ్ పూర్తి చేయడం జరిగిందని, ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం ద్వారా ఉచిత కుట్టుమిషన్ లను అందించడానికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ కి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బీసీ కార్పొరేషన్ ఈడీతో మాట్లాడి త్వరితగతిన మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఈనాడు జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షకు విక్టరీ విద్యార్థులు




**పాతపట్నం, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** ఈనాడు దినపత్రిక రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రతిభా, పాఠవ పోటీలలో విశేష ప్రతిభను చూపారు. పాతపట్నం మండల స్థాయిలో జరిగిన వ్యాస రచనలో టి. గోపిక, కే. లాస్య ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా, డిబేట్ పోటీల్లో పి. మృదుల ద్వితీయ స్థానం సాధించి శ్రీకాకుళం లో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఏవో శ్రీనివాస్ తెలిపారు. అద్భుత విజయాలు సాధించిన చిన్నారులను ప్రిన్సిపాల్ శంకర నారాయణ , డైరెక్టర్లు అప్పారావు, తారకేశ్వర రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించండి

### - కేంద్రానికి "సిటు "పనస రమేష్ డిమాండ్



**కొత్తూరు, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు ను తక్షణమే పునరుద్ధరణ చేయాలని సిఐటియు నేత పనస రమేష్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిటు మండల కమిటీ ఏర్పాటు చేసిన సమసవేశంలో 12 వ తేదీ న నిర్వహించే సార్వత్రిక సమ్మె పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్త కార్మిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొంటారని సిటు కన్వీనర్ రమేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు రద్దుచేయాలని, లేనట్లైతే భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. భవన నిర్మాణ కాసర్మికులకు గతంలో ఇచ్చిన సంక్షేమ పథకాలు నిలుపుదల చేశారని , పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ లు ఇవ్వడం లేదని, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చి లేబర్ కోడ్ ల వలన కార్మికులకు మేలు కలుగ పోగా పని గంటలు మాత్రం పెరిగాయని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నీరుగార్చిన, రాష్టంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అబద్దాలు ప్రచారం చేస్తూ అణచి వేత చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. కార్యక్రమం లో మండలానికి చెందిన పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## అనారోగ్యముతో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా

### - సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం కోస్ట పంచాయతీ పైడిపేట గ్రామానికి చెందిన పైడి రమణమ్మకు బుధవారం ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర్ రావు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కు రూ. 81000/-లు అందజేశారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రమణమ్మకు ఈ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర్ రావు గారు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుంది. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షానే ఉంటుందన్నారు. తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు పైడి రమణమ్మ.. ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పిషిని జగన్నాథం నాయుడు, ఎం పి టి సి ఆసిరినాయుడు, మాజీ ఎంపీటీసీ పైడి అప్పుడుదోర, పిసిని అప్పలనాయుడు, పైడి లచ్చన్న, పైడి శ్రీను, లియువ నేత పిసిని హరికృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**ఆమదాలవలస, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** బ్యాంకు పేరుతో జరిగే ఆన్లైన్ మోసాలపై ఖాతాదారుల అప్రమత్తంగా ఉండాలని సోషల్ సొసైటీస్ ట్రాన్స్ఫర్మేషన్ సిబ్బంది చిగురుపల్లి వెంకటేష్ తెలిపారు. ఆమదాలవలస మండలం దూసి గ్రామంలో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో బుధవారం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ మోసాలు కొరకు టోల్ ఫ్రీ1930, రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబడ్స్ మన్ టోల్ ఫ్రీ:14448 ఫోన్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకుల పేరుతో ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఖాతాదారుల అప్రమత్త లేకుంటే ఖాతాల నుంచి సొమ్మును దోచుకుంటారని తెలిపారు. ఇతరులకు ఆధార్, ఓటిపిలను చెప్పరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంతోషి కుమారి, సిబ్బంది హరినాథ్, బొడ్డేపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తహశీల్దార్ నూతన భవన నిర్మాణానికి చర్యలు

### - ఎమ్మెల్యే బగ్గు



**పోలాకి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** పోలాకి తహసిల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవటంతో నూతన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. బుధవారం నాడు రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి స్థల సేకరణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే కోటి 95 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామన్నారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో భవన నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, కిల్లి వేణుగోపాలస్వామి, ఉప్పాడ అప్పలరెడ్డి, లుకలాపు చిన్నబాబు, తెంబూరు గౌరినాయుడు, భైరి అచ్చెన్నాయుడు, తహశీల్దార్ , డిప్యూటీ ఎంపిడిఓ, అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ సమావేశానికి పయనమైన నీటి సంఘం అధ్యక్షులు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** విజయవాడలో నిర్వహించే నీటి సంఘాల అధ్యక్షులు, ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ తో ఏర్పాటు చేసిన సమావేశానికి నారాయణపురం ప్రాజెక్టు పరిధిలో గల అధ్యక్షులు విజయవాడ సమావేశానికి బుధవారం ప్రయాణమై వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో గురువారం జరిగే సమావేశానికి వీరు ప్రయాణమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటి సంఘాల అధ్యక్షులు ఈ సమావేశాల్లో పాల్గొనున్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీటికి కాలువల ఆధునీకరణ, ప్రాజెక్టులు స్థితిగతులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్టు నారాయణపురం ప్రాజెక్టు ఛైర్మన్ సనపల డిల్లేశ్వరరావు తెలిపారు. ఆయనతో పాటు నీటి సంఘం అధ్యక్షులు గురుగుబెల్లి అప్పలనాయుడు, దేశలంక వెంకటరమణ, హనుమంతు బాలకృష్ణ, పొట్నూరు కొండయ్య, గురుగుబెల్లి వాసుదేవరావు తదితరులు ఉన్నారు.

## జగనన్నను ముఖ్యమంత్రి చేయడమే మన లక్ష్యం

### - భావనపాడు లో వైఎస్ఆర్సిపి పార్టీ జెండా ఆవిష్కరణలో తిలక్



**సంతబొమ్మాలి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ప్రతి కార్యకర్త సైనికుడు వలే పనిచేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. మండలం భావనపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి జెండాను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ ను చేస్తుందని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న వైఎస్ఆర్సిపి నాయకులు పై దాడి చేసి అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఎన్ని దాడులు చేసిన అక్రమ కేసులు పెట్టిన ప్రజల తరపున నిరంతరం వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజలందరూ మళ్ళీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అరాచక పాలన మానకపోతే ప్రజలే తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీని గ్రామ గ్రామాల్లో మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. అనంతరం వృద్ధులకు, వితంతువులకు, మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాల వసంత రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు బి .మోహన్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ బి. రాజ్యలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ నాయకులు మార్పు నాగభూషణరావు ,జీరు బాబురావు, చిన్ని జోగారావు, బై ధర్మారావు, కారాడ చిన్నబాబు ,బత్తిని పకీరు, బి. వాసుదేవరావు, లోకేష్ తదితరులు ఉన్నారు.

# మునగపాక ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పై అవిశ్వాస తీర్మానం ఆమోదం



**మునగపాక, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పై బుధవారం అనకాపల్లి ఆర్డీవో షేక్ అయేషా, మండల తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో ఎం ఉషారాణి ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం నకు 11 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఆమోదించారు, జనవరి 9న మునగపాక ఎంపీపీ మల్ల జయలక్ష్మి, వైస్ ఎంపీపీలు బోజలక్ష్మి, చింతాడ దేవి లపై, వైసీపీ పార్టీకి చెందిన 11 మంది ఎంపీటీసీలు అవిశ్వాసమునకు అనకాపల్లి ఆర్డీవో, ఎంపీడీవోలకు తీర్మానములు అందజేశారు, దీనిపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో షేక్ అయేషా సమక్షంలో అవిశ్వాసమునకు 11 మంది ఎంపీటీసీలు ఆమోదించారు, ఆర్డీవో షేక్ అయేషా మాట్లాడుతూ ఎంపీపీ మల్ల జయలక్ష్మి, వైస్ ఎంపీపీలు బోజలక్ష్మి, చింతాడ దేవి లను అవిశ్వాసంలో 11 మంది ఎంపీటీసీలు ఆమోదించారని, మిగతా తదుపరి కార్యక్రమం నూతన ఎంపీపీ ఎంపికకు ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామని, తదుపరి ఆదేశాను ప్రకారం నిర్ణయిస్తామని అనకాపల్లి ఆర్డీవో షేక్ అయేషా తెలిపారు, ముందు జాగ్రత్తగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై పి ప్రసాదరావు ఆధ్వర్యంలో 144 సెక్షన్, మరియు సీసీ కెమెరాల ద్వారా పరిశీలన ఏర్పాటు చేశారు, మండల పరిషత్ ఏవో ప్రసాదు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మొల్లేటి కృష్ణవేణి, కర్రి సంజీవి, కాండ్రేగుల వెంకటలక్ష్మి, శరగడం అప్పల నరస, ఇల్లా శిరీష,బొడ్డెడ హైమ, సూరిశెట్టి రాము, మల్ల కాశి సురేష్,మద్దాల వీరు నాయుడు, కాండ్రేగుల కిరణ్, బొగడకుర్తి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపాలెం లో సిమెంట్ రోడ్లు నిర్మాణంకు శంకుస్థాపన



**మాకవరపాలెం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలో పాపయ్య పాలెం గ్రామపంచాయతీలో 17.50 లక్షలు శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు నిధులు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎం. పి టి సి వబ్బలరెడ్డి సుబ్బలక్ష్మి సిమెంటు రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న వీధి రోడ్లు సుమారు 400 మీటర్ల పొడవు సిమెంట్ తో నిర్మాణం చెప్పడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామంలో శాశ్వతంగా సమస్య ఉన్న 60 మీటర్ల పొడవున డ్రైనేజీ నిర్మాణం పనులు జాతీయ ఉపాధి పథకం నుండి నిధులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ వబ్బల రెడ్డి శివకుమార్, మండల యూత్ కార్యనిర్వహణ కార్యదర్శి ఎర్ర తాతబాబు, పాపయ్యపాలెం జాజిగడ్డ రిజర్వాయర్ చైర్మన్ కసిరెడ్డి తాతాజీ, గ్రామ పార్టీ అధ్యక్షులు పైల రాజబాబు, పార్టీ సీనియర్ నాయకులు అల్లు రమణ , లగుడు దేముడు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి టిడిపి పార్లమెంటరీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మాడుగుల జనసైనికులు



**విమాడుగుల, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో పెంటకోట కన్వెన్షన్ హాల్లో రెండోసారి పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన బత్తుల తాతయ్య బాబు నులిఅనకాపల్లి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాడుగుల నియోజవర్గాని కి మాడుగుల మండలానికి చెందిన ఉండూరు దేముడు మాడుగుల జనసేన పార్టీ నాయకులు సాలువా తో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో మాడుగుల జనసేన పార్టీ అధ్యక్షులు గట్రెడ్డి శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు గుమ్మాల నానాజీ దాము రౌత్ అశోక్ బలిరెడ్డి కన్నబాబు తదితరులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జంపెన గ్రామంలో పశువులు పాక మంట అంటుకుని ఒక వ్యక్తి మృతి



**విమాడుగుల, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం జంపిన గ్రామానికి చెందిన ధర్మ శెట్టి అచ్చితరావు45 సంవత్సరాలు వయసుగల అతను రాత్రి భోజనం చేసి అతను పశువులపాక దగ్గరకు వెళ్లి పడుకునే ముందు పశువుల కోసం దానా ఉడికించి మంటను పూర్తిగా ఆరపకుండా పడుకోవడం వల్ల ప్రమాదవ సాత్తుపాకలోమంట అంటుకొని పాకలో ఉన్న పశువులుఅతను మంటలో పూర్తిగా కాలిపోగా అతను కేజీహెచ్లో చికిత్సపొందుతూ ఈరోజు మరణించినట్లు గా మృతిని భార్య ధర్మ శెట్టి దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా ఎస్సై జి నారాయణరావు తెలిపారు.

# పూర్వ విద్యార్థిని అభినందించిన విజ్ఞాన్ విద్యానికేతన్ యాజమాన్యం..



**నరసన్నపేట, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థి దుంప మణికంఠను బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల విడుదలైన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో మణికంఠ డిప్యూటీ తాసిల్దారుగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో సన్మానం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, విద్యార్థులందరూ గురువుల బోధనలను శ్రద్ధగా విని, ఉన్నత ఆశయంతో విద్యను కొనసాగించాలని, నిరంతర కృషి పట్టుదల విజయనందిస్తాయని, చిన్ననాటి గురువుల బోధనలు తనలో ఆత్మస్థైర్యాన్ని, నిరంతరం శ్రమను పెంచిందని అదే ఈనాటి విజయానికి మూల కారణమని అన్నాడు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ ప్రవేశికను తప్పకుండా ప్రతిరోజు పఠించాలని, రాజ్యాంగ మూల సూత్రాలు ప్రవేశికలో పొందుపరచబడ్డాయని సమానత్వ భావనతో ముందుకు సాగేందుకు విద్యార్థులకు ప్రజలకు ఉపయోగపడతాయి అన్నారు. తమ విద్యార్థి సాధించిన విజయాన్ని యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా దేశం అధ్యక్షునికి పెంటకోట విజయ్ ఘన సత్కారం



**మునగపాక, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలం నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు బుధవారం అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రమాణ స్వీకారం సందర్భంగా.. జిల్లా పార్టీ అధ్యక్షులు గా రెండవసారి ఎన్నికయిన బత్తుల తాతయ్య బాబు కి మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ ఆధ్వర్యంలో చిరు సత్కారం చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్లవరహ నరసింగ రావు, అనకాపల్లి ఆవకాలువ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు, పాటిపల్లి యూనిట్ ఇంచార్జ్ ఆడారి జగన్నాథరావు, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షుడుదాడి శివ, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మల్ల శేషు, మాజీ సర్పంచ్ కర్రి రామ నాగేశ్వరరావు, ఆడారి బాలాజీ, ఆడారి యోగేశ్వరరావు, కాండ్రేగుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాసు పుస్తకాల్లో తప్పులుంటే దరఖాస్తు చేసుకోవాలి



**మాకవరపాలెం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలో రీ సర్వే చేసిన 11 గ్రామాల్లో రైతులకు పంపిణీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాల్లో విస్తీర్ణంలో తప్పులు ఉంటే వెంటనే మీ సేవలో మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ బి.వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రీ సర్వే చేసిన గ్రామాల్లో వీఆర్వోలు రైతుల వద్దకు వెళ్లి పట్టాదారు పాసు పుస్తకాల్లో వ్యక్తిగత సమాచారం అనగా పేరు, ఆధార్, ఫోన్ నెంబరు, అడ్రాస్ తేడాలు ఉంటే సరి చేయాలని ఆదేశించామన్నారు. అదే విధంగా సర్వే నెంబర్లు, సబ్ డివిజన్, విస్తీర్ణంలో తేడాలుంటే మీ సేవలో ధరఖాస్తు చేయించి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలంటూ వీఆర్వోలను ఆదేశించినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



**మాకవరపాలెం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టామని మాకవరపాలెం ఎంపిడిఓ ఛాయసుధ తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం బోర్ల మరమ్మత్తులకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాన్ని ఎంపిపి రుత్తల సర్వేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా రూ.5లక్షలతో మెటీరియల్ను ముందస్తుగా సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## జేమ్స్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం



**కొత్తూరు, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** కొత్తూరు వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణం లో జేమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారం తో ఉచిత నేత్ర చికిత్స వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. శిబిరానికి హాజరైన వారికి కంటి పరీక్షలు ఆప్తాలామిక్ అధికారి ఇప్పిలి జానకి రామయ్య కంటి పరీక్షలు నిర్వహించగా 22మందికి కాట్రాక్ట్ ఆపరేన్ చేయాలని నిర్ధారించారు. వీరికి జేమ్స్ అసుపత్రి లో ఆప రేషన్లు చేసేందుకు తరలిస్తామని అన్నారు. ఆపరేషన్లు చేసుకొన్నా వారికి ఉచితంగా భోజనం , మందులు ప్రయాణ ఖర్చులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జేమ్స్ ఆసుపత్రి పి ఆర్ ఓ లు రాము, గణేష్ లు పాల్గొన్నారు.

## శంకర్రావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలంలోని తెంబూరు గ్రామంలో పాత్రికేయులు కూర్మాపు శంకర్ రావు తండ్రి కూర్మాపు జగ్గారావు సోమవారం రాత్రి కాలం చేసినందున వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాయకులతో కలసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, కోదూరు సర్పంచ్ పనుకు మోహన్, తెంబూరు గ్రామ సర్పంచ్ బెనియా వెంకటరమణ, పెద్ద సరియాపల్లి సర్పంచ్ రోణంకి అన్నారావు, తెంబూరు వైస్ సర్పంచ్ ఎర్ర ఈశ్వరరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 విజేతకు ఘన సన్మానం



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాలలో ఏఎస్ఓ గా ఎంపికైన కొండపేటకు చెందిన కొండల రమేష్ విద్యాభ్యాసం చేసిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా సన్మానించారు. 2014--2016 విద్యా సంవత్సరాల్లో స్థానిక కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి అయిన కొండల రమేష్ సాధించిన ఈ విజయం ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ఆరంగి అప్పన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అప్పన్న మాట్లాడుతూ క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు అని తెలిపారు. రమేష్ విజయం కళాశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

# పేద కుటుంబానికి.. పెద్ద కష్టం

### - విద్యార్థి ఉమామహేష్ కు అనారోగ్యం - ఆర్థిక సహాయం కోసం వేడుకోలు




**ఆమదాలవలస, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** పేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చి పడింది. పిల్లలతో హాయిగా గడిపే వారందరికీ పెద్ద షాక్ తగలడంతో తల్లడిల్లి పోతున్నారు. అసలే రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబానికి పెద్ద కష్టం రావడంతో ఏమి చేయాలో పాలు పోవడం లేదు. అల్లారుముద్దుగా పెంచుకునే కొడుకుకి పెద్ద అనారోగ్యం కావడంతో, వైద్య ఖర్చుల కోసం నానా అవస్థలు పడుతున్నారు. కష్టం పెద్దదైన ఉన్నదంతా వైద్య ఖర్చులకోసం ఖర్చు చేశారు. అయినా ఇంకా చికిత్స కోసం లక్షల్లో కావలసి ఉండడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే. ఆమదాలవలస మండలం తొగరం గ్రామానికి చెందిన ఉడికల ఉమామహేష్ అనే విద్యార్థి తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఆడుతూ పాడుతూ సరదాగా ఉండే ఆ బాలుడు ఒకసారి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో వైద్య పరీక్షలు చేయిస్తే బ్లడ్ క్యాన్సర్ సోకిందని వైద్యులు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు, బంధువులు ఒక్కసారి ఆవేదనకు లోనయ్యారు. వైద్య ఖర్చులకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. విశాఖపట్నంలోని క్యాన్సర్ ఆసుపత్రికి తీసుకెళ్తే చికిత్స నిమిత్తం లక్షల్లో రూపాయలు అవసరం అవుతాయని వైద్యులు చెప్పిన క్రమంలో తల్లిదండ్రులు, బంధువులకు ఏం చేయాలో తెలియడం లేదు . తమ బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడండి అంటూ దాతలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు వేడుకుంటున్నారు. పేద కుటుంబం కావడంతో ఇప్పటికే ఉన్నదంతా ఖర్చుపెట్టిన తండ్రి, బంధువులు ఇప్పుడు దాతల వైపు ఆశగా చూస్తున్నారు. తమ బిడ్డని కాపాడడంటూ వేడుకుంటున్నారు. క్యాన్సర్ చికిత్స కోసం తమ బిడ్డకి అండగా నిలిచి ఆయుష్షు పోయాలని చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నారు. సమాజంలో మనసున్న దాతలు 8309074255, 9573679607 నెంబర్లను సంప్రదించి తోచిన సహాయం అందించాలని కోరుతున్నారు. సమాజంలో మానవత్వం చాటిచెప్పే ఎందరో దాతలు స్పందించి ఆ బాలుడికి ప్రాణాన్ని కాపాడేందుకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే ప్రోగ్రాం..



**నరసన్నపేట, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026 – 27 విద్యా సంవత్సర ప్రవేశాలకు బుధవారం “ఓపెన్ డే” కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే విద్యా సంవత్సరంలో కళాశాలలో నిర్వహించే కోర్సులు వివరాలు, వసతులు, ఆటస్థలం, పరిశోధనా ల్యాబ్లు, లైబ్రరీ మొదలగు వాటిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పరిశీలించే అవకాశాన్ని కల్పించారు. అన్ని రకాల సదుపాయాలతో ఉచిత జీవిత సాఫల్య విద్యను విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోర్సులు నిర్వహిస్తున్నామని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నిరంతర పర్యవేక్షణతో కూడిన విద్య లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దాడ లత అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపకులు కళాశాలను పరిశీలించారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## 9వ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో సత్తా చాటిన శుభలయ ఎంపియుపి పాఠశాల విద్యార్థులు




**హిరమండలం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** జనవరి 30,31 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో శుభలేఖ హిరమండలంలోని శుభలయ గ్రామానికి చెందిన పోతల మానస, బంగారు పతకం సాధించగా వాకాడ తనిష్క, కొట్నాల యామిని లు సిల్వర్ మెడల్ గేదెల శ్రీలక్ష్మి, గుండెల శరణ్య బ్రాంజ్ మెడల్ మరియు ఆల్ ఓవర్ ఛాంపియన్ ట్రోఫీని కూడా సాధించారు... ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... మా కుటుంబ సభ్యులు, కరాటే శిక్షకులు సింహాచలం, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే మాలో మనోధైర్యానికి, పట్టుదలకు విజయానికి కారణమని ఆనందం వ్యక్తం చేశారు తరువాత శుభలయ గ్రామ వీధుల్లో గ్రామస్తులు, పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి అంగరంగ వైభవంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు తరువాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేశారు

## తెలుగుదేశం పార్టీ జిల్లానూతన కార్యవర్గాన్ని అభినందించిన కన్నూరు తదితరులు



**పరవాడ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాలులో జరిగిన అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం. ఈ కార్యక్రమం లో నూతన కమిటీ అధ్యక్షులు గా ప్రమాణస్వీకారం చేసిన బత్తుల తాతయ్యబాబు ని అలాగే ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన లాలం కాసినాయుడు , మిగిలిన కార్యవర్గ సభ్యులను కలిసి పూల గుచ్చం తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ పైల జగన్నాథరావు,ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ కన్నూరు వెంకటరమణ,పరవాడ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జనపాల రాము మరియు సంతోష్ అప్పలరాజు తదితరులు.

## అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతబ్బాయి ప్రమాణస్వీకారంలో అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 4 , మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ బత్తుల తాత అబ్బాయి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొని జిల్లా అధ్యక్షులు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు, ఎలమంచిలి టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, జిల్లా టి ఎన్ టి సి ప్రధాన కార్యదర్శి పోనమళ్ళ కొండబాబు, బద్ది కాసుబాబు, దేశం శెట్టి అప్పలనాయుడు, దుప్పుతురు గ్రామ శాఖ అధ్యక్షులు బద్ది తాతాజీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడ్ షెఫర్డ్ స్కూల్ 45వ వార్షికోత్సవం

### – ముఖ్యఅతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రత్నాకర్






**అనకాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** పట్టణంలో సెంట్రల్ సిలబస్ స్కూల్ అంటే మెట్టమొదటగా గుర్తుకువచ్చేది గుడ్ షెపర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్. అటువంటి గుడ్ షెఫర్డ్ స్కూల్ 45వ వార్షికోత్సవం సందర్భంగా స్కూలు అధ్యాపకులతో బుధవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ హాజరై మాట్లాడారు. స్కూల్ వ్యవస్థాపకులు దివంగత వినియానంద పాల్ ఎంతో మంచి ఉద్దేశంతో అనకాపల్లిలో మొట్టమొదటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ప్రారంభించారు అని, వారి ఆశయాలను నెరవేర్చడానికి ఆయన కుమారుడు దేవానంద్ పాల్ ఎంతో కృషి చేస్తున్నారు అని ప్రసంశించారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో అధ్యాపకులు విద్యార్థుల పట్ల వెలగవలసిన తీరును ఆయన వివరిస్తూ గుడ్ షెపర్డ్ స్కూల్లో చదువుకున్న వారందరూ నేడు దేశవిదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని, తద్వారా గుడ్ షెపర్డ్ స్కూల్ అనకాపల్లి పేరును దేశవిదేశాలకు విస్తరింపజేసిందని అన్నారు. 45 ఏళ్లుగా ఎన్నో వందల మంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ ను గుడ్ షెపర్డ్ స్కూల్ అందించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ దేవానంద్ పాల్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా లో అయ్యప్ప స్వామి విగ్రహాలను గెలుచుకున్న పెదకాపు సూర్యనారాయణకు ఘన సత్కారం



**పాయకరావుపేట, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** లక్కీ డ్రా లో అయ్యప్ప స్వామి విగ్రహాలను గెలుచుకున్న పెదకాపు సూర్యనారాయణను చంటి గురు స్వామి, సూరిశెట్టి కన్నా ప్రకాష్ స్వామి,దేవవరపు శ్రీనివాసరావు, కొంకిపూడి మూలయ్య, దేవవరపు బుల్లిబాబు,కోన నగేష్ గురుస్వాములు ఘనంగా సత్కరించారు. అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ నిర్వహించిన డ్రాలో గ్రామానికి విగ్రహాలు రావడం అదృష్టంగా భావిస్తున్నామని గురుస్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల రవి, కొంకిపూడి రమేష్, పారేపల్లి శ్రీను, పారేపల్లి అప్పారావు, దేవవరపు వెంకటరావు, మాకినీడి చిట్టిబాబు, దేవవరపు రఘు, విశ్వనాథుని బాబ్జి, గానాల మహేశ్వరరావు, గానాల మణికంఠ, గోనెల దివాణం, కొంకిపూడి రమేష్, జీను నాగేష్ దేవవరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక గౌరీ పరమేశ్వర సారె ఊరేగింపు



**మునగపాక, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక సీతారాముల వారి దేవస్థానం మరియు శ్రీ గౌరీ పరమేశ్వర గుడికి ముందు మెయిన్ గేటు నకు ఆడారి ప్రసాద్, ఆడారి శ్రీరాములు 48 వేల రూపాయలు కమిటీకి అందజేశారు, అలాగే ఫిబ్రవరి 7 శనివారం జరగబోయే మునగపాక గౌరీ పరమేశ్వరుల ఉత్సవం నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నారు, అలాగే బుధవారం గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

## సాగునీటి సంఘాల పాత్ర

### – విజయవాడలో సమావేశం



**మునగపాక, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు, సాగునీటి సంఘాల పాత్ర అనే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో దశ దిశ నిర్దేశం లో జరిగే సాగు నీటి సంఘాల అధ్యక్షులు సమావేశానికై విజయవాడ అమరావతి హైకోర్టు దగ్గర,పేరెడ్ గ్రౌండ్స్ లో ఫిబ్రవరి 5 గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామునాయుడు అధ్యక్షతన జరిగే సమావేశానికి అనకాపల్లి ఆవకాల సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడికి ఇరిగేషన్ శాఖ ఏఈ ఆహ్వానం అందజేశారు

## అంగరంగ వైభవంగా ఎంవిఆర్ జన్మదిన వేడుకలు

### – ముందుగా కేక్ కట్ చేసి విషెస్ తెలిపిన కుటుంబ సభ్యులు – జిల్లా వ్యాప్తంగా అభిమానుల సమక్షంలో పలు సేవా కార్యక్రమాలు





**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** గెలుపై సాగర – ఆ గెలుపే నీదిరా.... అనే మాటలకు అర్థం వచ్చే విధంగా... మన జిల్లాలో ఉన్న ఏకైక వ్యక్తి ముత్యాల వెంకటేశ్వరావు (ఎంవిఆర్ ) అని చెప్పవచ్చు. ప్రజా సేవ కోసం, ప్రజల బాగోగుల కోసం నిత్యం పరితపిస్తున్న వ్యక్తి... తన అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన అభిమానులు వేయికళ్ల తోఎదురుచూస్తున్నారు. బుధవారం ఎం వి ఆర్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషులు,యువసేన సభ్యులు జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మా నాయకుడు కాబోయే ప్రజా నాయకుడు అంటూ జన్మదినాన్ని ఆనందంగా నిర్వహించారు . దీనిలో భాగంగా ఉదయం నుంచే అన్ని ప్రాంతాల్లోని కుల పెద్దలు, అభిమానులు నరసింగరావు పేటలోని ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనకాపల్లి.. లో... స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ సమీపాన ఎం.వి.ఆర్ యువసేన సభ్యుడు గైపూరి రాజు పర్యవేక్షణలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్ )చేతుల మీదుగా ప్రారంభించారు. చోడవరం... లో... ఎం.వి.ఆర్ యువసేన సభ్యుడు వెంకట శ్రీను ఆధ్వర్యంలో చోడవరంలో ఎం వి ఆర్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు హాస్టల్ పిల్లలకు అన్న సమాధానం ఏర్పాటు చేశారు. అదే విధంగా, గతంలో ఉచిత బస్సు యాత్రలకు, ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్లి వచ్చిన వారిలో చాలా మంది ఎం వి ఆర్ కు శుభాకాంక్షలు తెలియజేసి, మీ మంచిమనసు వలనే మాలాంటివారు తీర్థయాత్రలకు ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్లి రాగలిగామన్నారు. మాలాంటి వారి కొరకు మీరు ఏర్పాటు చేసిన ఇటువంటి మంచి కార్యక్రమం వలన మీ పేరు నేటికీ మర్చిపోలేకపోతున్నామన్నారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఆలయ నిర్మాణాలు కొరకు ఆర్థిక సాయం పొందిన కమిటీ సభ్యులు, ఫెలోషిప్ సభ్యులు కూడా ఎం.వి.ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి తరలివచ్చారు. మీలాంటి మంచి సహృదయుల వలనే మా గ్రామాలలో ఆలయనిర్మాణాలు, చర్చ్ లు అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో మీరు అనుకున్న కోరిక నెరవేరే విధంగా రాజకీయాలకు రావాలని ఎం వి ఆర్ ను వాళ్ళందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వాదాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను,మర్యాద పూర్వకంగా కలిసిన ఎండి రాజు

**పరవాడ, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్సీ--ఎస్టీ డివిఎంసి (డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ) సభ్యులుగా, మరియు రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ములకలపల్లి రాజు (ఎండి రాజు) నియమితులైన సందర్భంగా బుధవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా (ఐపీఎస్), అడిషనల్ ఎస్పీ ఎం. మోహన్ రావు, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ (డీఆర్ఓ) ఎన్. సత్యనారాయణ రావు ను, శాలువాతో సత్కరించారు .డివియంసి రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు గా నియమితులైన సందర్భంగా ఎండి రాజు కు శుభాకాంక్షలు తెలియజేస్తూ,, ఎస్సీ--ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, సామాజిక న్యాయం సాధన దిశగా కమిటీ మరింత చురుకుగా పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులు ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో ఎస్సీ--ఎస్టీ వర్గాల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయంతో పనిచేస్తామని ములకలపల్లి రాజు (ఎండి రాజు) తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు జి. సహదేవుడు, బొడ్డేడు అప్పారావు, టి జయశ్రీ, ఎం పైడి రాజు, తదితరులు పాల్గొన్నారు..



## అనకాపల్లి ఏపీబీజేఈ నూతన కార్యవర్గం



**అనకాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీబీజేఏ) అనకాపల్లి నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా నియమించబడింది. కశింకోటలో ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షులు షేక్ ఛాంద్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరాయంగా పోరాడుతున్నది ఒక ఫెడరేషన్ మాత్రమే అన్నారు. యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలు చూసి ప్రతి ఏటా సభ్యుల సంఖ్య పెరుగుతూ వస్తుందని అన్నారు. సుమారు 20 ఏళ్లుగా అనకాపల్లిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ సమస్యపై యూనియన్ పోరాడుతుందని అన్నారు. అనంతరం అక్రిడేషన్ కమిటీ సభ్యులైన బి.ఈశ్వరరావు, బి. కొండలరావు, పీలా నాగ లను సన్మానించారు. అలాగే ఏపీబీజేఏ నూతన కార్యవర్గంను అంతా అభినందించారు. నూతన కార్యవర్గం అనకాపల్లి ఏపీబీజేఏ అధ్యక్షులుగా పైలా రామారావు, ప్రధాన కార్యదర్శిగా కోరిబిల్లి గణేష్, ఉపాధ్యక్షులుగా జూమ్ శేఖర్, జాయింట్ సెక్రటరీగా పూసర్ల రాజా, కోశాధికారిగా బి. గంగాధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా షణ్ముక్, కుమార్, హనుమంతరావు, యడ్ల రామకృష్ణ ఎన్నికయ్యారు.

# ముగిసిన ఇంటర్ కాలిజియట్ మెన్ అండ్ ఉమెన్ నెట్ బాల్, హ్యాండ్ బాల్ పోటీలు





**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంటర్ కాలిజియట్ నెట్ బాల్, హ్యాండ్ బాల్ పురుషులు, మహిళల పోటీలు మిసెస్ ఎవిఎన్ కాలేజ్ లో జరిగాయి. ఈ నెల 2,3 తేది ల్లో జరిగాయి. ఈపోటీలు మంగళవారం సాయంత్రం ముగిసాయి. నెట్ బాల్ మహిళల విభాగంలో ప్రధమ స్ధానంలో మిసెస్ ఎవిఎన్ కళాశాల, ద్వితీయ స్ధానంలో ప్రగతి వ్యాయామ విద్యా కళాశాల, తృతీయ స్ధానం సెంట్ జోసెఫ్ కళాశాల నిల్చింది. నెట్ బాల్ పురుషుల విభాగంలో మిసెస్ ఎవిఎన్ కళాశాల ప్రధమ స్ధానంలోను, ద్వితీయ స్ధానంలో ప్రగతి వ్యాయామ కళాశాల, తృతీయ స్ధానంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల భీమిలి నిల్పంది. హ్యాండ్ బాల్ మహిళల విభాగంలో ప్రధమ స్ధానంలో మిసెస్ ఎవిఎన్ కళాశాల, ద్వితీయ స్ధానంలో ప్రగతి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, తృతీయ స్ధానంలో స్పెస్ డిగ్రీ కళాశాల, నిల్చాయి. పురుషుల హ్యాండ్ బాల్ పోటీల్లో మిసెస్ ఎవిఎన్ కళాశాల ప్రధమ స్ధానంలోను, ద్వితీయ స్ధానంలో ప్రగతి వ్యాయామ కళాశాల, తృతీయ స్ధానంలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల నిల్చింది. ఈసందర్భంగా ఐఐపీఈ స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎవిఎన్ కళాశాల వ్యాయామ విద్యావిభాగం హెడ్గాడాక్టర్ గోపీ కృష్ణ, డాక్టర్ వై. శ్రీనివాస రావు, డాక్టర్ లక్ష్మణ్ రెడ్డి, క్టర్ గౌరీ శంకర్, డాక్టర్ ప్రవీణ్, ఫిజికల్ డైరెక్టరు, రామకృష్ణ, రాజేష్, సంధ్యారాణి పి ఈటీ ఆదిలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ : జపాన్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ ఔషధ సంస్థ ఇసాయి ఫార్మా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రాంగణ నియామకాలను నిర్వహించింది. ఇసాయి ఫార్మాలో ప్రవేశస్ధాయి ఫిక్సిడ్ టర్మ్ ట్రైనీ ఉద్యోగాలకు సైన్సు మరియు ఫార్మశీ విభాగాలకు చెందిన గ్రాడ్యుయేట్‌లకు అవకాశాలు కల్పించారు. ఈ నియామక ప్రక్రియకు గీతం విద్యార్ధులతో పాటు నగరంలోని వివిధ కళాశాలల నుంచి 200 మందికి పైగా విద్యార్ధులు హజరయ్యారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ మరియు గీతం స్కూల్ ఆప్ ఫార్మశీ విద్యార్ధులు ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ అవగాహన, విశ్లేషనాత్మక నైపుణ్యాలు మరియు పరిశ్రమకు సిద్దత ఉన్న అభ్యర్ధులను గుర్తించారు. గీతం కెరీర్ గైడెన్స్ డైరక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ ఇసాయి వంటి ప్రతిష్టాత్మక సంస్ధలతో భాగస్వామ్యాలు, పరిశ్రమ -విద్యా సంస్ధల అనుసంధానాన్ని బలోపేతం చేసి, విద్యార్ధుల ఉద్యోగయోగ్యతను పెంచుతామని తెలిపారు. గీతం పారిశ్రామిక సంబంధాల విభాగం సీనియర్ మేనేజర్ శ్రీమతి ప్రభా రాజమహంతి మాట్లాడుతూ నాణ్యమైన నియామక అవకాశాలు కల్పించడం మరియు ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో విద్యార్ధులను విజయవంతమైన కెరీర్‌లకు సిద్దం చేయడంలో గీతం నిరంతరం కట్టుబడి ఉందనడానికి ఈ డ్రైవ్ నిదర్శనమన్నారు. ఇసాయి ఫార్మా మానవ వనరుల విభాగం విశాఖ సైట్ లీడ్ లోకేష్‌బాబు మాట్లాడుతూ గీతం సహకారంతో విశాఖలోని వివిధ కళాశాలల విద్యార్ధులకు తమ సంస్ధలో ఉద్యోగాలకు ప్రాంగణ నియామకాలు నిర్వహించామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి భాగస్వామ్యాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఇసాయి నియామక బృందం గీతం అందించిన మౌలిక సదుపాయాలు, సమన్వయం మరియు సంస్ధాగత సహకారాన్ని అభినందిస్తూ విద్యార్ధుల సన్నదత మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను ప్రశంసించింది.

# గీతంలో ఇసాయి ఫార్మ ప్రాంగణ నియామకాలు

**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** జపాన్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ ఔషధ సంస్థ ఇసాయి ఫార్మా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రాంగణ నియామకాలను నిర్వహించింది. ఇసాయి ఫార్మాలో ప్రవేశస్ధాయి ఫిక్సిడ్ టర్మ్ ట్రైనీ ఉద్యోగాలకు సైన్సు మరియు ఫార్మశీ విభాగాలకు చెందిన గ్రాడ్యుయేట్‌లకు అవకాశాలు కల్పించారు. ఈ నియామక ప్రక్రియకు గీతం విద్యార్ధులతో పాటు నగరంలోని వివిధ కళాశాలల నుంచి 200 మందికి పైగా విద్యార్ధులు హజరయ్యారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ మరియు గీతం స్కూల్ ఆప్ ఫార్మశీ విద్యార్ధులు ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ అవగాహన, విశ్లేషనాత్మక నైపుణ్యాలు మరియు పరిశ్రమకు సిద్దత ఉన్న అభ్యర్ధులను గుర్తించారు. గీతం కెరీర్ గైడెన్స్ డైరక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ ఇసాయి వంటి ప్రతిష్టాత్మక సంస్ధలతో భాగస్వామ్యాలు, పరిశ్రమ -విద్యా సంస్ధల అనుసంధానాన్ని బలోపేతం చేసి, విద్యార్ధుల ఉద్యోగయోగ్యతను పెంచుతామని తెలిపారు. గీతం పారిశ్రామిక సంబంధాల విభాగం సీనియర్ మేనేజర్ శ్రీమతి ప్రభా రాజమహంతి మాట్లాడుతూ నాణ్యమైన నియామక అవకాశాలు కల్పించడం మరియు ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో విద్యార్ధులను విజయవంతమైన కెరీర్‌లకు సిద్దం చేయడంలో గీతం నిరంతరం కట్టుబడి ఉందనడానికి ఈ డ్రైవ్ నిదర్శనమన్నారు. ఇసాయి ఫార్మా మానవ వనరుల విభాగం విశాఖ సైట్ లీడ్ లోకేష్‌బాబు మాట్లాడుతూ గీతం సహకారంతో విశాఖలోని వివిధ కళాశాలల విద్యార్ధులకు తమ సంస్ధలో ఉద్యోగాలకు ప్రాంగణ నియామకాలు నిర్వహించామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి భాగస్వామ్యాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఇసాయి నియామక బృందం గీతం అందించిన మౌలిక సదుపాయాలు, సమన్వయం మరియు సంస్ధాగత సహకారాన్ని అభినందిస్తూ విద్యార్ధుల సన్నదత మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను ప్రశంసించింది.

# సమర్ధవంతమైన నాయకత్వాన్ని అందించవచ్చు

**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** జైన పండితుడు, మేనేజ్‌మెంట్ నిపుణుడు ఎడ్యువర్సిటీ ఎడ్యుకేషన్ స్ధాపకుడు డా. ముని ఆదర్శ్ ఆచార్యజీ మంగళవారం ఇక్కడ ఇంటిగ్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ఏం విపి ఐ ఐ ఏం ఏం లో "మైండ్ మేనేజ్‌మెంట్ సచేతన జీవనం అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్ధులు వున్నారు. తన ప్రసంగంలో డా. ముని ఆదర్శ్ ఆచార్యజీ అంతర్గత నియంత్రణ, ఆత్మజ్ఞానం, నైతిక జీవనం సమర్ధవంతమైన నాయకత్వానికి సమగ్ర విజయానికి పునాదులని వివరించారు. జైన తత్వసూత్రాల ఆధారంగా, మైండ్ మేనేజ్‌మెంట్ మరియు సచేతన జీవనం ద్వారా ఒత్తిడిని అధిగమించడం, ఆలోచనల్లో స్పష్టతను పెంపొందించుకోవడం, క్లిష్టమైన ఆధునిక జీవితంలో లక్ష్యబద్ధమైన జీవనాన్ని నిర్మించుకోవడం ఎలా సాధ్యమో విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఐ ఏం ఏం చైర్మన్ డా. ఎస్. పి. రవీంద్ర, డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్, వైస్ చైర్మన్ డా. విజయ రవీంద్ర, ఈక్యూ ఫర్ పీస్ వైస్-ప్రెసిడెంట్ డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్, మరియు డాక్టర్ సరాబంది మాట్లాడారు. ఆధునిక విద్యా--మేనేజ్‌మెంట్‌లో ఆధ్యాత్మిక విలువలను సమన్వయం చేయడంలో డా. ముని ఆదర్శ్ ఆచార్యజీ చేసిన సేవలను వారు ప్రశంసించారు. యువత, వృత్తిపరుల మధ్య ఇలాంటి దృక్కోణాలు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డా. ముని ఆదర్శ్ ఆచార్యజీకి ఆధ్యాత్మిక మేనేజ్‌మెంట్, విద్య, సచేతన నాయకత్వ రంగాల్లో



ఆయన చేసిన విశిష్ట సేవలకు గాను "స్పిరిచువల్ సైంటిస్ట్ అవార్డు" ప్రదానం చేశారు. ప్రాచీన జైన జ్ఞానాన్ని ఆధునిక సమాజానికి అన్వయించేలా ప్రాయోగిక రూపంలో అందిస్తున్నందుకు ఈ పురస్కారం ఆయనకు అందజేయబడింది. ఈ కార్యక్రమంలో సి. శ్రుతి సారణి, డా. కృష్ణవీర్ అభిషేక్ రచించిన "జినేంద్ర రామాయణం" గ్రంథాన్ని డా. ముని ఆదర్శ్ ఆచార్యజీ ఆవిష్కరించారు. ఈ గ్రంథం రామాయణాన్ని జైన దృక్కోణంలో విశ్లేషిస్తూ, అహింస, కరుణ, ఆత్మనిగ్రహం, అంతర్గత జాగృతి వంటి విలువలను సాహిత్యాత్మకంగా ప్రతిపాదిస్తుంది. ఆధునిక సమాజంలో నైతిక--ఆధ్యాత్మిక విలువలను ప్రోత్సహించడమే ఈ రచన లక్ష్యమని రచయితలు తెలిపారు.

# దళితుల ప్రస్తావన లేని కేంద్ర బడ్జెట్

## -డిహెచ్ పిఎస్, కెవిపిఎస్ నేతలు మండిపాటు




**అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** దేశంలో 25శాతంగా ఉన్న దళిత ,ఆదివాసీల ప్రస్తావన కేంద్ర బడ్జెట్ లో లేకపోవడం దారుణమని డిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జె.వి .ప్రభాకర్ మండిపడ్డారు. ఈ మేరకు నగరంలోని రామా టాకీస్ రోడ్డులో గల అంబేద్కర్ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వైఖరిని ఖండిస్తున్నామన్నారు .మొత్తం బడ్జెట్ రూ.53లక్షల47 315 కోట్లుగా ఉందని దీంట్లో కేవలం రూ.16 లక్షల కోట్లు మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించారని తెలిపారు .అందులో దామాషా ప్రకారం 18 శాతం కింద దళితులకు రావాల్సిన రూ.2లక్షల 88 వేల కోట్లు, ఆదివాసులకు రావాల్సిన ఒక లక్ష 12 వేల కోట్లురావాల్సి ఉండగా దళితులకు 1లక్ష 40వేల కోట్లు ఆదివాసీలకు 80 వేల కోట్లు మాత్రమే కేటాయించి దగా చేశారన్నారు.. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులలో 10 శాతం నిధులు ఖర్చు చేయలేదని, ఆదివాసుల విషయంలో కూడా ఇదే రకంగా అన్యాయం జరిగిందన్నారు .ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న విధ్వంసానికి మాత్రం రూ 5వేల కోట్లు కేటాయించడం అభ్యంతరకరమన్నారు. దళితుల ఆర్థిక అభివృద్ధికి ఎం ఎస్ ఎంఈ ,ఎన్ఎస్ఎఫ్ డిసి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ లకు గత సంవత్సరం కేటాయించిన నిధులలో ఆంధ్రప్రదేశ్ కు రూ 7వేల కోట్లు బకాయిలు ఇంకా చెల్లించాల్సి ఉందన్నారు. దీనికి తోడు పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో రూ.80 వేల కోట్ల వెనక్కి తీసుకుందన్నారు .స్టీల్ ప్లాంట్ కోసం కేవలం రూ.100 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుతున్నారని మండిపడ్డారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు సుబ్బన్న మాట్లాడుతూ రైతులకు 4.1శాతం సబ్సిడీ తగ్గించి,డేటా సెంటర్లకు 2047 వరకు టాక్స్ హాలిడే ప్రకటించడం దారుణమన్నారు. దళితులకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి రూ.96 వేల కోట్లకు తగ్గించారని చెప్పారు. ఇది కేవలం కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని పేదలకు దీనివల్ల ఓనకురేది ఏమీ లేదని తెలిపారు. కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ అధ్యక్ష ,కార్యదర్శులు ఎస్ ,రాజులు, జి. రాంబాబు, కెవిపిఎస్ కార్యదర్శి టి .చిరంజీవి, ఉపాధ్యక్షుడు ఏ. పార్ధసారథి తదితరులు పాల్గొన్నారు

# పట్టాదారు పాసుపుస్తకాలపై గ్రామసభ



**పద్మనాభం, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం వెంకటాపురం పంచాయతీలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా స్ధానిక తహశీల్దారు కాకర ఆనందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకాలును ఇచ్చేముందు డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి రైతులు వివరాలు పెట్టామని ప్రతి రైతు చూడాలని అన్నారు. ఎవరికైనా భూ వివరాలు గానీ, ఆధార నమోదు గానీ, పేరు నమోదు గానీ ఇతర అభ్యంతరాలు ఉన్న ఎడల తమకు తెలియజేయాలని, వాటిని వెంటనే సరిదిద్దుతామని తెలియ జేశారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భూ సమస్యల నుంచి శాశ్వతంగా బయటపడాలని ఆయన తెలియజేశారు. అభ్యంతరాలు అన్ని పూర్తయిన తర్వాత పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వెంకటాపురం సర్పంచ్ కె రమణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ ఎ గంగరాజు, ఇతర ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.